

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం , 08 జూలై 2025

పేజీలు 14

- పేద ప్రజలకు కష్టతరంగా మారిన వీఆర్వోల దర్శన భాగ్యం
- తహశీల్దార్, సచివాలయ కార్యాలయాలంటూ విధులకు ఎగనామం
- రహస్య ప్రాంతం వేదికగా కార్యకలాపాలు
- భారీ ఎత్తున డబ్బుచేతులు మారుతున్న వైనం

రెవెన్యూ శాఖలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు (వీఆర్వో) లదే కీలక పాత్ర. ఆ శాఖలో ఏ పని జరగాలన్న వారి నుంచే ఫైల్ కదలాల్సి ఉంటుంది. వీఆర్వోలు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను లిఖితపూర్వకంగా తీసుకొని ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించాల్సిన బాధ్యత వారిదే. అటువంటి వీఆర్వోలు గాడి తప్పారు. తమ స్వార్థ చింతన కోసం అలవాటు పడి తమ ఉద్యోగ ధర్మాన్ని మరచి అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా నిలుస్తున్నారు.

# చిక్కని దొరకని!

## అక్కడంటారు ఇక్కడంటారు ఎక్కడా కనిపించరే?

కొందరు వీఆర్వోలు రహస్య ప్రాంతాలను ఏర్పాటు చేసుకొని కాసులు ఇస్తేనే ఫైల్ కదిలే విధంగా ఆరాటపడుతుం డడంతో పేద ప్రజలు ఆవేదన చెందే పరిస్థితి ఏర్పడుతోందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

ధర్మవరం మేజర్ న్యూస్

02 పేజీలో









అనంతపురం నగరంలోని

# పాతూరులో దారుణం

2 లక్షల రూపాయలు అప్పు.

నెలకు 20వేల రూపాయల వడ్డీ.

చక్రవడ్డీ ,బారువడ్డీ, పేరుతో, చిత్రహింసలకు గురవుతున్న బాధితులు.

అప్పుతీసుకున్న వ్యక్తిపై తీవ్రస్థాయిలో దాడి చేసిన చక్రవడ్డీ వ్యాపారులు.

చక్రవడ్డీ వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన వన్టౌన్ ఇన్చార్జి సీఐ శ్రీకాంత్ యాదవ్.

మిగతా 4లో












## ఆర్టీసీ బస్టాండ్‌ను శుభ్రంగా ఉంచండి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ

**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోనికి జాయింట్ కలెక్టర్ శివ్నా రాయణ ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఎంతో విలు వైన ఆర్టీసీ స్థలం అన్యాక్రాంతమవుతోందని ఫిర్యాదులు వస్తున్నాయి. ఆర్టీసీ బస్టాం డ్ స్థలాన్ని పక్కాగా కొలతలు వేయించి ప్రహారీ నిర్మించాలని సూచించారు. బస్టాండ్ ఆవరణంలోని అపరిశుభ్రతను వారంలోగా పూర్తిగా తొలగించాలన్నారు.ప్రజలకు, ప్రయాణికులకు అవసరమైన మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించాలని తెలిపారు. ఈ సందర్శనలో ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోనితో పాటు సీటీఎం శ్రీలక్ష్మి, డీఎం కేగంగాధర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మొహరం చివరి రోజు వేడుకలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** భక్తి శ్రద్ధలతో ఘనంగా మొహరం వేడుకలు కనేకల్ మండల కేంద్రంలో సోమవారం చివరి రోజు పీర్ల దేవుళ్ళు బావికి వెల్లారు. ఈ సందర్భంగా వేకువ జామునే పూల దండలు, పూల చత్రియులతో పీర్ల స్వాములను ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఉదయం నాలుగు గంటల సమయంలో పీర్ల సావిడి వద్ద నుండి పీర్ల స్వాములను ఎత్తుకొని ఊరిలోని అనంతరం పీర్ల స్వాములు ఊరంతా సవారి చేసి మరల పీర్ల చావడి వద్దకు చేరుకున్నారు. మరల ఆరు గంటల సమయంలో పీర్ల చావిడి వద్ద ఉన్న అగ్నికి గుండమ్మలో స్వామివారిలో రంగ ప్రవేశం చేసారు. మరియు సాయంత్రం నాలుగు గంటలకు ప్రాంతంలో అన్ని పీర్లను ఎత్తుకొని ఊరంతా పీర్ల సవారి నిర్వహించారు. అనంతరం స్వాములు చివరకు జలదికి వెల్లిపోయారు. ఈ పండుగ వాతావరణంలో ప్రజలు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలపై మండిపడిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాపై రాజకీయాలకు సంబంధం లేకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటుంటే వైసీపీ నేతలకి కనబడలేదా అని ఆమె ప్రశ్నించారు. మీ ఒక్క ఛాన్స్ ప్రభుత్వంలో ఇసుకను గుట్టల మాదిరిగా నిల్వ చేసే ప్రభుత్వం మాది కాదని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ ఇసుక మాఫీయాతో కోట్ల రూపాయలు సంపాదించిన సంగతి రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని అన్నారు.జిల్లా వైసీపీ నేతలు మాట్లాడేది మానుకొని అక్రమ ఇసుక రవాణా పై కూటమి ప్రభుత్వంపై జరుగుతున్న విషపు మాటలు నిరూపించే దమ్ము మీకుందా అని పేర్కొన్నారు. సాక్ష్యాలుంటే నిరూపించాలని రాజకీయ గుర్తింపు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పై చౌకబారు మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇసుక లేకుండా చేసి, భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేసి, ఇసుక ధరలు ఆకాశాన్ని అంటే లాగా చేసిన పార్టీ మీదని ప్రజలు మరిచిపోయే పరిస్థితిలో లేరని తెలిపారు. ప్రకృతి వరమైన ఇసుకను ప్రజలకు ఉచితంగా ఇవ్వకుండా వైసీపీ నేతలు చేసిన అక్రమ ఇసుక గురించి రాష్ట్రానికే కాదు దేశ వ్యాప్తంగా తెలుసునని అన్నారు.

# చిక్కరు... దొరకరు

▸▸ మొదటి పేజీ తరువాయి

వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీఆర్వోలను అధిక శాతం సచివాలయాల్లో విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా అదే పద్ధతిని అవలంబిస్తుండడంతో అదే వారు పని దొంగలుగా మారడానికి అవకాశం చిక్కింది. ఎవరైనా వీఆర్వో కోసం సచివాలయానికి వెళ్తే అక్కడివారు తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లారని చెబుతారు. అక్కడ నుంచి అష్ట కష్టాలకోర్చి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్తే సచివాలయం అని చెబుతారు. చివరికి పనుల కోసం వచ్చిన సామాన్య ప్రజలు మాత్రం అక్కడ ఇక్కడ తిరుగుతూ వారి దర్శన భాగ్యం దొరక్క మిన్న కుండి పోయే పరిస్థితి ఏర్పడుతోంది. చివరికి వీఆర్వోలు చిక్కరు దొరకరు అంటూ నిట్టూర్పులు వదిలే పరిస్థితి ధర్మవరం మండలంలో చోటు చేసుకుంటోంది.

### కష్టతరంగా మారిన వీఆర్వోల దర్శన భాగ్యం....

వివిధ పనుల కోసం వచ్చే సామాన్య ప్రజానీకానికి వీఆర్వోల దర్శన భాగ్యం కష్టతరంగా మారుతోంది. ప్రతిరోజు ఉదయం 10 గంటలకు ప్రతి విఆర్ఓ తమ కేటాయించిన సచివాలయంలో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. అయితే ఆ సచివాలయంలో అర్ధగంట లేదా గంటసేపు ఉంటారో లేదో అప్పుడే అక్కడ నుంచి నిష్క్రమిస్తుంటారు. బయటకు వెళ్తూ వెళ్తూ పనిమీద తాసిల్దార్ కార్యాలయానికి వెళ్తున్నామని సహస్ర ఉద్యోగులకు చెప్పి వెళుతుంటారు. వీఆర్వో తో పని కోసం ప్రజలు సచివాలయానికి వెళ్తే అక్కడ ఉద్యోగుల నోట నుంచి వచ్చే పదం తాసిల్దార్ కార్యాలయం. దీంతో అష్ట కష్టాలు పడి తాసిల్దార్ కార్యాలయం కి వెళ్తే మచ్చుకైనా కనిపించారు. అక్కడ సంప్రదించగా అడుగు అంటారే కాని ఆయన దర్శన భాగ్యం మాత్రం కుదరదు. సచివాలయంలో సంతకం చేసి తమ సొంత వ్యాపకాలలో నిమగ్నమవుతున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరికొందరైతే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ మామూలు ఇస్తేనే లేదంటే వచ్చే ప్రజలను ముప్పు తిప్పలు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు అన్న విమర్శలు ఆ వర్గాల ద్వారా వ్యక్తమవుతోంది.

### రహస్య ప్రాంత వేదికగా అవినీతి కార్యకలాపాలు....

కొందరు వీఆర్వోలు ధర్మవరం పట్టణంలోని కొన్ని రహస్య ప్రాంతాలను ఒక డెన్ గా ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ రహశ్య ప్రాంతానికి వెళ్లాలంటే కొందరు మధ్యవర్తుల ద్వారా అమ్మమ్యాలు పుచ్చుకొని వెళ్లాల్సి ఉంటుంది. అడంగల్ లో పేరు తొలగించాలన్న, చేర్చాలన్నా, కొత్త పాస్ పుస్తకాలు మంజూరు చేయాలన్న, ప్రతి పనికి ఓ రేటు పెట్టి వసూలు చేస్తున్నట్లు సమాచారం. కొందరు వీఆర్వో లు జీతం కంటే గీతానికే అత్యంత ప్రాధాన్యత నిస్తుండడంతో డబ్బులు ఇచ్చుకోలేని పేద ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.



## చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి

**పామిడి, మేజర్ న్యూస్:** ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు సుపరిపాలనతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యపడిందని ఎంపీ అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. పామిడి లోని 11వ వార్డులో సోమవారం ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్తో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఎన్డీయే ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమం, చేపట్టిన అభివృద్ధిని వివరించారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గ్రామాలకు సరైన రహదారులు సైతం కరువయ్యాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించిందన్నారు. అందులో భాగంగానే పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనంతో పాటు మరెన్నో పథకాలను అర్హులైన వారందరికీ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, బొమ్మా మోహన్ కృష్ణ, చీమల రాముయాదవ్, ఇల్లూరు రామాంజనేయులు, మహ మ్మద్ రఫీ, శివ, సుదర్శన్, ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 9 న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### భారత కార్మిక సంఘాల సమాఖ్య



**కూడేరు మేజర్ న్యూస్:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై ఉక్కు పాదాన్ని మోపుతూ కార్మిక హక్కులను కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఈనెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల అధికారంలో కార్మిక వర్గం మీద ఉక్కు పాదాన్ని మోపుతూ కార్మిక హక్కులను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని రావడం జరుగుతున్నదని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ కార్మికులు మరింత శ్రమదోపిడికి గురే విధంగా జీవోలు తీసుకొని రావడం ఎంతవరకు సమంజసం అని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం మండల కార్యదర్శి రమణ సిపిఎం మండల కార్యదర్శి. కరీం. మలికారుజన. ఖిల బారత రైతుకూలి సంఘం. జిల్లాకోశాదికారి. రాయుడు.. నాయకులు. సంజప్ప. మలరాయుడు. తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధన సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు, రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి తెలిపారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పోరాట సమితి ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ బి సి డి వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్తూపం వద్ద వారికి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేకు కోసే సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ 1994 జూలై 7వ తేదీన ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం నందు 20 మంది మాదిగ యువకులతో పురుడు పోసుకుని ఇండియా వరకు ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా మాదిగ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తీసుకెల్లి గౌరవ సుప్రీంకోర్టులో న్యాయం కోసం పిటిషన్ వేసి పోరాడి విజయం సాధించినట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పును చారిత్రాత్మకమైన తీర్పును గౌరవ సుప్రీంకోర్టు ఇవ్వడం శుభ సూచకమని తెలిపారు. ఈ తీర్పు ద్వారా ఎస్సీలో ఉన్న 59 మాదిగ ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం ఏ బి సి అని మూడు గ్రూపులుగా విభజించి వారికి రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించడం శుభ పరిణామం అన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది మాదిగ బిడ్డలు ఆత్మబలి దానాలు, ప్రాణ త్యాగాలు చేసుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత 30ఏళ్లుగా పోరాడిన పోరాట ఫలితమే ఎస్సీ కేటగిరేషన్ అని అన్నారు. ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమరులకు, మాదిగ వీరులకు జోహార్లు అర్పిస్తూ నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు సురేష్ మాదిగ, గంగాధర్ మాదిగ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం రూరల్ పరిధిలో యువతి అదృశ్యం కేసు నమోదు.. విచారణ



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కురుగుంట వైఎస్సార్ కాలనీకి చెందిన ఓ యువతి అదృశ్యమైంది. ఈ యువతి ఆర్టీసీ బస్టాండ్ నుంచిఅదృశ్యమైనట్లు సీసీ కెమరాల్లో నిక్షిప్తమైనా కేసు నమోదుకు అనంతపురం త్రీటౌన్ పోలీసులు నిరాకరించారు. అమ్మాయి నివాసం రూరల్ సీఎస్ పరిధిలో ఉందని.. తమకు సంబంధం లేదంటూ తేల్చిచెప్పారు. మరోవైపు ఆర్టీసీ బస్టాండ్ నుంచియువతి అదృశ్యమైందని.. అది త్రీటౌన్ పరిధిలోనే,వస్తుందని అటు రూరల్ పోలీసులు కేసు నమోదుకు చేయాలా వద్దా అని మీమాంసలో పడ్డారు.ఈ విషయమై బాధిత కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం నుంచి రాత్రిదాకా రెండు పోలీస్ స్టేషన్లు తిరిగారు. ఎట్టకేలకు ,రాత్రి రూరల్ కేసు నమోదు చేశారు

## పదవి విరమణ పొందిన పరిపాలన అధికారి దామోదరయ్యకు ఘన సన్మానం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న పి దామోదరయ్య జూన్ నెల 30 తేదీన సోమవారం పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందిన సందర్భంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన ఎంపీడీవో లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ పుష్పవతి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ పాల్గొని సన్మాన సభ నిర్వహించారు. ఈ సభలో అధికారులు నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరా లుగా బెలుగుప్ప ఎంపీడీవో కార్యాలయం నందు పరిపాలనాధికారిగా పనిచేస్తూ గత నెల 30వ తేదీన పదవి విరమణ పొందారని, విధుల పట్ల కచ్చితత్వం, మంచి పేరు సంపాదించుకున్నారని, ఉద్యోగంలో చేరినాక పదవి విరమణ అనేది సర్వసాధారణమని, ఎన్ని సంవత్సరాలు పనిచేశామని కాదని, మనం పని చేసిన చోట విధులు సక్రమంగా నిర్వర్తిస్తే మన పేరు ఎప్పటికీ నిలిచిపోయి ఉంటుందన్నారు. తన శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలన్నారు. పదవి విరమణ పొందిన దామోదరయ్య మాట్లాడుతూ ప్ర ప్రథమంగా జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ అంచేలంచలగా పదోన్నతి పొందుతూ పరిపాలనాధికారిగా బెలుగుప్ప ఎంపీడీవో కార్యాలయం కి రావడం జరిగిందని, ఏవోగా బెలుగుప్పలో పదవి



విరమణ పొందుతున్నానని, 35ఏళ్ల సర్వీసులో ఎలాంటి మచ్చ లేకుండా బయటికి పోవడం సంతోషంగా ఉందని, అలాగే పదవి విరమణ పొందడం బాధగా ఉందని తెలిపారు. అనంతరం అధికారులు, నాయకులు, గ్రామ సచివాలయ, ఉద్యోగస్తులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పదవి విరమణ పొందిన ఏవో పి.దామోదరయ్య కు భార్య భాగ్యలతకు పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏవో పృథ్వి సాగర్, ఈఓఆర్ డి శివరంజని, ఎస్ ఓ నాగరత్నాభాయి, హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్, ఏపీవో మురళీకృష్ణ, పిఆర్‌జెఈ పరుశురాం ఎంపీటీసీలు ఈశ్వరప్ప శకుంతలాబాయి, సర్పంచులు రామి రెడ్డి, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని సచివాలయం ఒకటి నందు సచిన్ రహర్, అసిస్టెంట్ కలెక్టర్ పంచాయతీ కార్యదర్శిగా 14 రోజుల శిక్షణలో భాగంగా కణేకల్ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. అసిస్టెంట్ కలెక్టర్ ని తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహా రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వీఆర్వోలు పవన్ కుమార్, రుద్రప్ప, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, కనేకల్ నాలుగు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## బెలుగుప్పలో మొహరం పండుగ సందర్భంగా పెద్ద సరిగెత్తు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మతసామరస్యానికి ప్రతీక అయినా మొహరం వేడుకల్లో భాగంగా సోమవారం పెద్ద సరిగెత్తు నిర్వహించారు. పీర్ల చావిడిలో వన్నూరు స్వామి పీర్ల దేవునితో పాటు మిగిలిన పీర్ల దేవలకు ముజావర్లు పూజలు చేసి చెక్కర చదివింపులు చేశారు. అంతేగాక వన్నూరు స్వామికి మొక్కుబడి ఉన్న భక్తులు వారి పిల్లలకు వారి తూకముతో సమానంగా చక్కెరతో చదివింపులు నిర్వహించారు. భక్తులతో దేవాలయ ప్రణాంగం కిటకిటలాడింది. మొక్కుబడి ఉన్నవారు అగ్నిగుం డంలోకి కట్లు, మొద్దులు, చెట్లు వేసి మొక్కలు తీర్చుకున్నారు. సోమవారం పెద్ద సరిగెత్తు కార్యక్రమంలో భాగంగా తప్పట్లతో భక్తులు (పానకాలతో) పీర్ల చావిడి కు పోయి పీర్ల దేవుళ్లకు చదివింపులు, పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున పీర్ల దేవుళ్ళు పురవీధుల గుండా మేళతాళాలతో, తప్పెట్లతో భక్తుల నడుమ గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ భక్తులకు దర్శనమిస్తూ, అనంతరంఅగ్నిగుండ ప్రవేశం నిర్వహిస్తారు. మంగళవారం దేవుళ్ళు జలదికి వెళ్లే కార్యక్రమంతో మొహరం వేడుకలు ముగుస్తాయని ముజావర్లు తెలిపారు.

## నేడు బెలుగుప్పలో వైయస్సార్ జయంతి వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో మంగళవారం వైయస్సార్ 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని మండల కన్వీనర్ చిన్నమచ్చున్న తెలిపారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఉరవకొండ ఇంచార్జీ వై విశ్వేశ్వర రెడ్డి పిలుపుమేరకు బెలుగుప్ప మండలంలో వైఎస్సార్ విగ్రహాము వద్ద వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి మండల వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కావున పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేసుకుంటున్నామన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలి

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. అనంతపురం బళ్లారి జాతీయ రహదారి శ్రీవారు నుంచి పలు ప్రాంతాలకు మంజూరైన రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ భూమి పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి తోడ్పాటు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి కేశవ్ గుత్తేదారులకు సూచించారు. మంజూరైన రోడ్ల నిర్మాణ పనుల వివరాలను మంత్రి వెల్లడించారు. నియోజకవర్గంలోని ఉరవకొండ నుంచి రాయపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్ల 90 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఉరవకొండ శివారు కనేకల్ కూడలి నుంచి పాత సొంత మార్కెట్ మీదుగా గుంతకల్ రహదారి వరకు నూతన సిమెంట్, తారు రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల 95 లక్షలు, ఉరవకొండ జాతీయ రహదారి నుండి విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామము వరకు నూతన తారు రోడ్డు నిర్మాణం కోసం రూ.3కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగాటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, జంగల్ గోవిందు, ప్యారం కేశవానంద, చల్లా భగవాన్, కండక్టర్ తిమ్మప్ప, ఉండబండ వన్నూరు స్వామి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## తాగునీటి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

### ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కోరిన కార్మికులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ గ్రామీణ తాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న తమకు గత 14 నెలలుగా వేతనాలు చెల్లించలేదని, వేతనాలతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కార్మికులు కోరారు. రక్షిత తాగునీటి పథకం ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి కేశవ్ కు వారు సంబంధిత వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు వేతనాలు ఏడాదికిపైగా చెల్లించకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. తమ కుటుంబాలు గడవక అప్పులు చేసి జీవనం కొనసాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనం నుంచి ఈ సి ఎస్ రికవరీ చేసినప్పటికీ 18 నెలల కాలం గా తమ ఖాతాలకు జమ కాలేదన్నారు. అదేవిధంగా తమకు ప్రమాద బీమా చెల్లించలేదన్నారు. 14 నెలల కాలంగా వేతనాలు అందకపోవడంతో తమ ఇంటి బాడుగలు, కరెంటు చార్జీలు, పిల్లల చదువులతో పాటు ఇతరత్రా ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే తమ వేతనాలు చెల్లించి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు చొరవ చూపాలని కార్మికులు ఆర్థిక మంత్రి పయ్యావులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఉమాపతి, మల్లికార్జున, హరీష్, ఎర్రి స్వామి, లక్ష్మీనారాయణ, సాదిక్ వలి, శంకరయ్య, తిప్పయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

## గోపులాపురం వద్ద రోడ్డు ప్రమాదం

### ఎర్రగుడి గ్రామానికి చెందిన వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామానికి చెందిన హరిజన తిప్పేస్వామి (52) కనేకల్ మండలం గోపాలపురం వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలవడంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు మృతుడు ద్విచక్ర వాహనంపై పుల్లంపల్లి కి పీర్ల పండుగకు వెళ్లి స్వగ్రామం ఎర్రగుడికి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా ఎదురుగా ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య శ్యామల ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మృతి చెందిన వ్యక్తికి టిడిపి నాయకులు సంతాపం తెలిపారు.

## అధికారులను సన్మానించిన పాస్టర్స్ అసోసియేషన్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని పలుశాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులను నియోజకవర్గంలోని పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఆయా కార్యాలయాలకు వెళ్లి ఘనంగా సన్మానించారు. తొలుత అర్బన్ సీఐ జయానాయక్, తహసీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి ఎంపీడీఓ కొండన్నలను వారు శాలువా కప్పి , పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు, సమాజ శ్రేయస్సుకోసం నిరంతరం పాటుపడుతున్న అధికారులను సన్మానించినట్లు తెలిపారు. అలాగే క్రైస్తవుల శ్మశాన వాటిక, కమ్యునిటీ హాల్, చర్చిల నిర్మాణాలకు స్థలాల సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయచంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ జె. కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్, ట్రెజరర్ ఆనంద్, సహాయ కోశాధికారి పీటర్, సభ్యులు డేవిడ్ వీరేష్, యోసేపు, హనోకు పాల్గొన్నారు.



## ప్రజలకు వేగంగా సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

### మెప్మాలో ఆర్పీలకు ట్యాబులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** ప్రజలకు వేగంగా సేవలు అందించాలన్నది ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మెప్మా ఆర్పి లకు ట్యాబులు పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ సాధనాలను ఉపయోగించుకుంటూ మహిళలు తమ పనులను వేగవంతంగా నిర్వహిం చే అవకాశం లభిస్తుందని అన్నారు.అలాగే మహిళలు అభివృద్ధిలోఅన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. అనంతరం మెప్మాలు ఆర్పి మహిళలకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు మరియు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పేదరికంలేని నవసమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమనీ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. "సుపరిపాల నలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డిలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఆయన తనయుడు, యువ నేత కాలవ భరత్ సోమ వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వంలోని కుటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక సాయం గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్నా తమకు అందలేదని కొందరు అసహాయత వ్యక్తపరిచారు. అందుకు కారణాలపై సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన వారికి సమస్యను వివరించటంతో పాటు వీలైనంత త్వరగా లబ్ధి చేకూరేల చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు,మల్లెశప్ప, సోము, విజయ కుమార్ (అప్పాజి) , కాటా వెంకటేశులు, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

### నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి.



**మడకశిర మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద నేడు నిర్వహించే దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి నాయకులకు ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర అనుబంధ కమిటీ అధ్యక్షు లు, జిల్లా అనుబంధ కమిటీ అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ అధ్యక్షులు, మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపిటీసీలు, మున్సిపల్ మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు, మండల కమిటీ అనుబంధం అధ్యక్షులు, సర్పంచులు వైస్ సర్పంచులు, ఎంపీటీ సీలు, సచివాలయ జెసి ఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీ ర్లు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు మాజీ యానిమేటర్లు, పంచాయతీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను జయప్రదం చేయాలని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి నాయకులకు సూచించారు.

### తాగునీటి వ్యవస్థ మెరుగుపరచడంలో

# పయ్యావుల పాత్రే కీలకం





### ఇచ్చిన హామీకి కట్టుబడి తాగునీటి సమస్యను పరిష్కరించాం

### ప్రజలు ఆశీర్వదించండి, అభివృద్ధి చేసి చూపిస్తాం - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో తొలి నుంచి తాగునీటి వ్యవస్థను మెరుగుపరచడంలో కీలక పాత్ర పయ్యావులదేనని, గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి,6 నెలల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడమే ఎందుకు నిదర్శనమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొం డ నియోజకవర్గ కేంద్రం ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో పట్టణంలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించడం కోసం ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకాన్ని ఆర్థిక మంత్రి కేశవ్ సోమవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. జల జీవన్ మిషన్ కింద రూ 22 కోట్లతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకంలో భాగంగా రూ 16.35 కోట్ల నిధులతో కూడేరు మండలం ఊదిరిపికొండ నుంచి ఉరవకొండ వరకు నిర్మించిన తాగునీటి పథకాన్ని మంత్రి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి కేశవ్ మాట్లాడారు. ప్రజలు మమ్మల్ని ఆశీర్వదిస్తే అభివృద్ధి అంటే ఏమి టో చేసి చూపిస్తామన్నారు. ఉరవకొండ అభివృద్ధికి సేవకుడిగా పనిచేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నానన్నారు. గత ఎన్నికల్లో తాగునీటి సమస్య పరిష్కారాన్ని బాధ్యతగా తీసుకున్నానని, ఇచ్చిన మాటకు కట్టుబడి 2025 జనవరి 1వ తేదీ పనులు మొదలుపెట్టి మూడు దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపుతూ ఆరు నెలల్లో తాగునీటి పథకం పనులను పూర్తిచేసినట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంగా నిర్లక్ష్యానికి గురైన పట్టణ తాగునీటి వ్యవస్థని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో పట్టణానికి 15 రోజులకు ఒకసారి నీలిచ్చిన ఇబ్బందికర పరిస్థితి ఉండేదని, గత పాలకులు ఐదేళ్లలో ఒక్క మీటర్ పైప్ లైన్ వేయలేకపోయారని విమర్శించారు. పీఏబీఆర్ డ్యాం నుంచి ఉదిరిపికొండకు గతంలోనే పైపులైను వేస్తే, ఉదిరిపికొండ నుంచి దాదాపు రూ.17కోట్లు ఖర్చుపెట్టి ఈ రోజు ఉరవకొండ సంపులోకి నీళ్లు తెచ్చా మని, ఇక్కడి నుంచి పట్టణానికి తాగునీరు సరఫరా చేస్తామన్నారు. ఉరవ కొండలో తాగునీటి వ్యవస్థను మెరుగుపరచడంలో తన కృషే కీలకమని గుర్తు చేశారు. గతంలో ఉరవకొండలో మూడవ ట్యాంకు కట్టింది తామేనని, పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేయడం రాష్ట్రంలోనే ఒక రికార్డ్ గా పేర్కొ న్నారు. పూర్తిస్థాయిలో నీళ్లు రావడానికి ఇంకా సమయం పడుతుందన్నారు. నింబగల్లు వద్ద ఫిల్టర్ బెడ్లు అధ్వానంగా ఉండడంతో, వాటికి ప్రత్యామ్నా యంగా మైక్రో ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేస్తున్నామని, మరో వారంలో అవి అందుబాటులోకి వస్తాయన్నారు. ఇంకా చేయాల్సిన అభివృద్ధి చాలానే ఉందని, ఇళ్ల నిర్మాణం లాంటి అనేక సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోందని, అతి త్వరలో ప్రజలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రిపూట భోజనం రూ.5లకే అందు బాటులోకి వస్తుందని చెప్పారు. నిర్దేశిత ప్రదేశంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అన్న క్యాంటీన్, కూరగాయల మార్కెట్ కు ప్రతిపాదనలో ఉన్న స్థలాలను మంత్రి కేశవ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అంతకుమునుపు ఉదయం పీఏబీఆర్ వద్ద రక్షిత మంచినీటి పథకం పంపు రూములో నూతనంగా ఏర్పాటు చేసిన పి1, పి2, పి3 ( ఒక్కొక్కటి 350 హెచ్ పి సామర్థ్యం కలిగిన ) మోటార్లను రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సురేష్, డిఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈలు ఐజయ్య, దివ్య, తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్,తెదేపా మండల కన్వీనర్ ఎన్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, నాయకులు ప్యారం కేశవానంద, చల్లా భగవాన్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, వరప్రసాద్, మాజీ ఎంపిటీసీ సుంకన్న, పాతపేట గోవిందు, తాజుద్దీన్, ఏళ్ల తిమ్మప్ప, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, బూదగవి చిరంజీవి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కుమారస్వామి, మనీ చౌదరి, ప్యారం భరత్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### అనంతపురం నగరంలోని

# పాతూరులో దారుణం

### 2 లక్షల రూపాయలు అప్పు,

**నెలకు 20వేల రూపాయల వడ్డీ.**

**చక్రవడ్డీ ,బారువడ్డీ, పేరుతో, చిత్రహింసలకు గురవుతున్న బాధితులు.**

**అప్పుతీసుకున్న, వ్యక్తిపై తీవ్రస్థాయిలో దాడి**

**చేసిన చక్రవడ్డీ వ్యాపారులు.**

**చక్రవడ్డీ వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన వన్టౌన్ ఇన్చార్జి సీఐ శ్రీకాంత్ యాదవ్.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని పాతూరు కు చెందిన బాబ్జాన్ (40) రాణి నగర్ కు చెందిన వడ్డీ వ్యాపారి, దగ్గర రెండు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు., రెండు లక్షలకు నెలనెల 20వేల రూపాయల వడ్డీని కడుతున్నాడు. గత కొన్ని రోజులుగా వడ్డీ కట్టకపోవడంతో ప్రతిరోజు వేధింపులకు గురవుతున్నాడు బాబ్జాన్ నగరంలోని పాతూరులో



బాబ్జాను,20 సం.గా బంగారం షాప్ నిర్వహిస్తూ ఉన్నాడు ,నిన్నటి దినం షాప్ లో ఉండగా వడ్డీ వ్యాపారులు 5 మంది ఒక్కసారిగా బాబ్జాన్ పై దాడి చేసి తీవ్ర స్థాయిలో పిడుగులు గుద్దారు. దీంతో బాబ్జాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.. తనకు కొన్ని రోజులు టైం ఇవ్వాలని వీలైనంత తొందరగా సొమ్ము చెల్లిస్తానని చెప్పినప్పటికీ వారు వినకపోతే తీవ్రస్థాయిలో చావుబగారు అడ్డు చెప్పబోయిన చుట్టుపక్కల షాపు వారిని కూడా తీవ్ర స్థాయిలో చావబాగారు కాల్ మనీ వ్యాపారస్తులు దీంతో షాపుల వారందరూ కలుసుకొని బంగారం వ్యాపారస్తులతో కలిసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పోలీసులకు తమ ఆవేదన వ్యక్తం చేశారు వన్టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని కాల్ మనీ దారులకు తీవ్ర స్థాయిలో హెచ్చరించి కౌన్సిలింగ్ ఇచ్చారు ఎవరినైనా డబ్బు ఇవ్వాల్సి వస్తే వారికి కోర్టు ద్వారా నోటీసులు అందజేయాలని వారిని కొట్టే ప్రయత్నం చేస్తే కేసులు నమోదు చేస్తానని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. బాబ్జాన్ పై దాడి చేసిన ఐదు మందిపై ,కేసులు నమోదు చేశారు ఎవరైనా కాల్ మనీ, దారుల బారిన,పడి ఇబ్బందులు పడుతూ, ఉంటే పోలీస్ స్టేషన్కు రావాలని వారికి పూర్తి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.. ఎవరైనా అధిక వడ్డీ ,కోసం, వేధించినా ,డబ్బుల కోసం వేధించినా, కఠిన చర్యలు తప్పని హెచ్చరికలు జారీ చేశారు. అవసరానికి డబ్బు తీసుకోవాలని తక్కువ వడ్డీకి డబ్బు తీసుకోవాలని అత్యవసర పరిస్థితుల్లో, మాత్రమే, అప్పు తీసుకోవాలని బాధితులకు స్పష్టం చేశారు ..ఎవరైనా కాల్ మని,, బాధితులు ఉంటే తమకు ఫిర్యాదు చేస్తే పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.


## నిడిమామిడి అమ్మవారికి ప్రత్యేక పూజలు..



మడకశిర మేజర్:సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల జమ్మాని పల్లి,గ్రామం లో వెలసిన నిడిమామిడి అమ్మ వారికి ఆషాడ మాసం సందర్భంగా. సోమవారం రోజు నగలు పలు రకముల పుష్పాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయానికి అమ్మవారి దర్శన భాగ్యం.ఆశీస్సులు పొందడానికి విచ్చేసిన భక్తాదుల ఆధ్వర్యంలో హెూమాలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు.అందించడం జరిగినది.

## 10న శ్రీ శివ సాయి బాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

### - జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



తాడిపత్రి మేజర్ న్యూస్: గురుపౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలో ని సంజీవ్ నగర్5 రోడ్ లో ఉన్న శ్రీ శివ సాయి బాబా ఆలయంలో గురు పౌర్ణమి మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా ఈనెల10 న గురువారం సాయినాధునికి ఉదయం నుండి సాయంత్రం పల్లకి సేవ వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం10గం, నుండి అన్నదాన కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. బాబా దర్శనానికి భక్తులకు సౌకర్యార్థంగా ఏర్పాట్లను జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని బాబాను దర్శించుకొని పాత్రులు కాగలరని కోరారు.

## మందకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ 31వ వ్యవస్థాపక దినోత్సవం, ఎస్సీ వర్గీకరణ సారధి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినం పురస్కరించుకొని సీనియర్ దళిత నాయకులు బీసీ ఆర్ దాస్ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం సర్వజన ఆస్పత్రిలోనీ టీబి వార్డు, ఆర్తో వార్డులో సుమారు 150 మంది రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యం గా ఎమ్మార్పీఎస్ ను మందకృష్ణ స్థాపించి 31 సంవత్సరాల పాటు చేసిన పోరాటం చారిత్రాత్మకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరి,శివ రెడ్డెప్ప, సప్లయర్ శివ, గోపాల్, సులోచన, నారాయణ స్వామి, లింగామయ్య, జయమ్మ, ఎర్రిస్వామి ,రామకృష్ణ, మోహన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అనారోగ్యాల పాడిన పడి మృతి చెందిన కుటుంబాలను సోమవారం పుట్టపర్తి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పరామర్శించారు మండలంలోని రెడ్డిపల్లిలో మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా వంకరకుంట, బసిరెడ్డిపల్లి, సానే వారిపల్లి, బాపన కుంట తదితర గ్రామాలలో పర్యటించి ఆ కుటుంబాలను పరామర్శించడం జరిగింది. అధైర్య పడవద్దని అండగా ఉంటామని కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొరకల రమణ,మండల ఉపాధ్యక్షులు కే. సూర్యనారాయణ, మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి, సర్పంచులు ప్రసాద్, బొజ్జ నాయక్ ఉన్నారు.

## బంజారా నృత్య ప్రదర్శన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో అనంత అటవీ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బంజా రాల వేషధారణతో లంబాడి నృత్యాలు జానపద ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అనంత అటవీ గ్రామీణ అభి వృద్ధి సంస్థ అధ్యక్షుడు తోట నరసింహులు మాట్లాడుతూ పురాతనమైన గ్రామీణ తోలు బొమ్మలాటలు, లంబాడి నృత్యాలు, జానపద కలలు, మరుగున పడకుండా ప్రభుత్వం ప్రోత్స హించి అభివృద్ధి పర చాలన్నారు. అనంతరం కోఆర్డి నేటర్ శివశంకరరావు మాట్లాడుతూ బంజార తమ భావాలను నృత్య, పాటల రూపంలో ప్రదర్శిం చడం చాలా ఆనం దంగా ఉందన్నారు. ఇలాంటి కలలను అభివృద్ధి పరచాల న్నారు ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవ ప్రసాద్, కళాశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు, అనంత అటవీ గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పంటల బీమా నమోదు చేయించుకోండి : కలెక్టర్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో పంటలు సాగు చేసే రైతులు పంటల బీమా పథకంలో నమోదు చేయించుకోవాలని కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన PMFBY పథకం క్రింద ఖరీఫ్, 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వం ప్రకటన చేసిందని, ఖరీఫ్ 2025 సంవత్సరానికి గాను శ్రీ సత్య సాయి జిల్లాలో దిగుబడుల ఆధారంగా పంటల భీమా కోరకు, కంది, వరి, మొక్క జొన్న, ఆముదం, రాగి పంటలు ఉన్నాయన్నారు. పై పథకం అమలుకు గాను అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కంపెనీ ఎంపిక చేయబడిందని,నూతన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకంలో జిల్లాలో పత్తి, వేరుసెనగ, దానిమ్మ, బత్తాయి, టమోటా పంటలు ఉన్నాయన్నారు. పై పథకం అమలుకు గాను Iffco-Tokio కంపెనీ అమలు చేస్తుందన్నారు. పంటల భీమా పథకంలో రైతులు సొంతంగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని, రైతులు ప్రీమియం బ్యాంకులో పంట రుణం తిసుకునేటపుడు భీమా కూడా చేయించు కోవచ్చునని,పంట రుణంలో ప్రీమియం మినహాయించు కుంటారన్నారు.ఒకవేల రైతుకు ఇస్తం లేకపోతె భీమా చేయించు కోవడం నుండి మినహాయింపు కోరవచ్చునని, రైతు ప్రీమియం ను జాతీయ పంటల భీమా పోర్టల్ నందు నేరుగా కానీ, మీ సేవా కేంద్రము నందు గాని నమోదు చేసుకోవచ్చునన్నారు.ఏకరానికి కంది పంటకు 102 రూపాయలు, వరి పంటకు- 200, మొక్క జొన్నకు- 165, ఆముదం, రాగి పంటలకు 100 రూపాయలు, ప్రత్తి పంటకు- 1900, వేరుసెనగకు- 640, దానిమ్మ పంటకు 3750 రూపాయలు, బత్తాయి పంటకు 2750 రూపాయలు, టమోటా పంటకు 1600 రూపాయలు చెల్లించాలన్నారు. జిల్లా లోని రైతులు పంటల భీమా పథకం లో నమోదు చేయించు కొని, ప్రతీకుల పరిస్థితులలో పంట నష్టాలు వచ్చినపుడు భీమ పరిహారం పొందాలని జిల్లా కలెక్టర్ రైతులందరినీ కోరుతూ, భీమాకు సంబంధంచిన పోస్టర్లను విడిదల చేసారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

### - నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట - గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నాం

### - సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట, ఎంపీ పార్థసారథి



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొ న్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకొని సోమవారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సోమవారం భాగంగా స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ బీ.కే పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలోని ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రజలకు చేరుతున్నటువంటి తీరుపై ప్రజలను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. పలువురు గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసు కు రాగా సమస్యలపై ప్రత్యేక చొరవ చూపి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ బీ.కే పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ,దానిని అదిగమించడానికి కృషి చేస్తున్నట్లు వివరిం చారు. దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం అగ్రగామిగా నిలవాలంటే మరో 10 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికా రంలో ఉండేలా ప్రజలు ఆశీర్వదిం చాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఎంపీ బీ.కే పార్థసారథి కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం కొండయ్య, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, మాజీ సింగి ల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చాజిల్లా అధ్యక్షుడు కేశవ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్,సర్పంచులు రహంతుల్లా, శివప్ప నాయుడు, చంద్రశే ఖర్, ఉప సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీం ద్రారెడ్డి, దొనికొండ ఆనంద్, అక్రమ్ భాష, బోర్ వెల్స్ రవి , రామాంజనేయులు రెడ్డి (రాము), నరసిం హులు (చిన్నోడు), దాసి రెడ్డి,బుసనగారి సూర్యశేఖర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సికిందర్, ఐ.టిడిపి పవన్, ప్రవీణ్ కుమార్, మోహన్ కృష్ణ,డీలర్ బాబు, యూనస్, అసిఫ్, జీనులకుంట బావ, పెద్ద ఆంజనేయులు, రాము, ఫీల్డ్ అసిస్టెంట్లు బాబ్జాన్, నాగరాజు,ప్రసాద్ రెడ్డి, అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# 10 మంది గంజాయి ముఠా అరెస్ట్

### - 1.709 కిలోల గంజాయి, 7 సెల్ ఫోన్లు స్వాధీనం - సమావేశంలో అర్బన్ సీఐ జయానాయక్



రాయదుర్గం, మేజర్ న్యూస్: కర్నాటక నుండి గంజాయి తీసుకువచ్చి రాయదుర్గం లో విక్రయిస్తున్న పది మంది గంజాయి ముఠాను ఆరెస్ట్ చేసి, వారి నుండి 1.709 కిలోల గంజాయి, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆదేశాల మేరకు పట్టణంలోని కణేకల్లు రోడ్డు లోని రైల్వే బ్రిడ్జి వద్ద వాహనాలు, పరిసర ప్రాంతాలు తనిఖీ చేస్తుండగా గంజాయి తరలిస్తున్న ముఠా పట్టుబడినట్లు తెలిపారు. ఈ ముఠాలో కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామానికి చెందిన బోయ నరేష్, అదే మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కొడపల్లి రామాంజినేయులు, చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఎరుకుల మారెన్న, ఆత్మకూరు మండలం తోపుదుర్తి కి చెందిన మాదిగుబ్బ చిటమ్మరప్ప, అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామానికి చెందిన కంటగాని వెంకటరాముడు, జిల్లా కేంద్రంలోని చంద్రబాబు కొట్టాలకు చెందిన దంపట్ల జీవన్ కుమార్, రుద్రంపేటకు చెందిన బండి ఉదయ్ కిరణ్, ఎన్టీఆర్ కాలనీకి చెందిన ఇమాం సాబ్, రాణీ నగర్ కు చెందిన షేక్ అన్వర్ భాష, గార్లదిన్నె మండలం పాతకల్లు కు చెందిన అంచెల రసూల్ ఖాన్ ఉన్నట్లు తెలిపారు. వీరంతా కర్నాటకకు చెందిన బళ్లారి లోని రైల్వే స్టేషన్, బస్టాండ్ లలో ఉన్న సాధువుల నుండి కిలో రూ.25 వేలకు కొనుగోలు చేస్తున్నట్లు అంగీకరించారన్నారు. ఈ ముఠా రైలు మార్గం ద్వారా రాయదుర్గం చేరుకుని, గంజాయిని చిన్నచిన్న పాకెట్లుగా తయారు చేసి పాకెట్ ను రూ.800 ప్రకారం విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. సులువగా సంపాదనకు అలవాటు పడి దురాశతో గుట్టుగా గంజాయి దందా సాగిస్తున్నట్లు తెలిపారు. వీరిని అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు.

# రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారు

**-అమరావతి, పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా సీఎం పని చేస్తున్నారు**
**-చిగిచెర్ల గ్రామంలో పరిటాల శ్రీరామ్ పర్యటన**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తొలి ఏడాదిలో ప్రజలు చూస్తున్న అభివృద్ధి కొంతేనని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు నాగేంద్రతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఇంటి వద్ద శ్రీరామ్ కు మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవు తోందన్నారు. తాము చేసింది చెప్పుకోవడానికి మాత్రమే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం లేదని.. ఇంకా చేయాల్సిన వాటి గురించి చెబుతూనే.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని.. దీని వలన రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కుపోయిందన్నారు. కానీ ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేర్చడంతో పాటు రాష్ట్రాభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు మహేష్ చౌదరి, చిగిచెర్ల రాఘవరెడ్డి, పార్థారెడ్డి, ఆదినారాయణ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో.. పెద్ద సరిగెత్తు





**-భారీగా తరలివచ్చిన భక్తులు**
**-భక్తిని చాటిన హిందూ, ముస్లింలు**
**-భక్తుల నడుమ స్వామి వారు అగ్నిగుండ ప్రవేశం**

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్ సర్కిల్లోని హసేన్, హుస్సేన్, హిమామీ ఖాసీం, మౌలాలి, బాబావలి, జలాలి టోపీ సాహెబ్ పీర్లు మరియు కొత్తపేట పోస్ట్ ఆఫీస్ వీధిలోని పీర్లు, రాజేంద్రనగర్, యాదవ్ వీధి, సిద్దయ్య గుట్ట, లోని కోట తదితర ప్రాంతాల్లోని పేర్లను అలంకరించి ఘనంగా పెద్ద సరిగెత్తు నిర్వహించారు. అనంతరం తెల్లవారుజామున పురవీధుల గుండా పిల్లలు, పెద్దలు, వృద్ధులు ఆనందంతో చిందులు తొక్కి, భక్తి పర్వశం చాటారు. హిందూ, ముస్లింల ఐక్యతతో స్వామివారిని ఊరేగించారు. భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తుల నడుమ స్వామివారి అగ్నిగుండ ప్రవేశం చేశారు. సాయంత్రం జల్దీ కార్యక్రమాన్ని పోలీస్ బందోబస్తు నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట లోని సర్కిల్ కమిటీ నిర్వహకులు బిల్లే. శ్రీనివాసులు, చంద్ర, కళ్ళు మా భాష, హసేన్, మస్తాన్, పోస్ట్ ఆఫీస్ పీర్ల నిర్వాహకులు పప్పీ (జిలాన్), మహేష్, మౌళి, కిష్టపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం



**- హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి.,**

**మడకశిర మేజర్ న్యూస్:**తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని 13వ, 14 వ వార్డుల్లో సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం లో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుతగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు స్థానిక మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆమె 13వ, 14వ వార్డులలో ప్రతి గడపగడపకు తిరుగుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అదేవిధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు ఆమె వివరించారు. అదేవిధంగా మహిళల అభివృద్ధి, సాధికారత కేవలం కూటమి ప్రభుత్వంలో మాత్రమే సాధ్యపడు తుందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 13వ 14వ వార్డు లో గడపగడపకు ఆమె తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రామాలయం ఆవరణంలో ఏమ్మార్పీఎస్ జెండా ను ఆవిష్కరించినట్లు మండల అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నజలాలపురం ఓబులేసు, సురేష్, మల్లికార్జున,కరెంటు నల్లప్, మురళి, డాక్టర్ రాము, శివమూర్తి, పవన్ ,నాగలింగ, హరీష్, భాస్కర్, హరికృష్ణ, ఏర్నాగప్ప,రవి,పలువురు యువ నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని 240 బూత్ పరిధి లోని పూలేరు రోడ్డు నందు సుపరి పాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం బూత్ కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పాలన పై ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందాయ,లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్న, పథకాలు రాకున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ సోమశేఖర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాసులు, అమానుల్లా, మునీస్వామి, వేణు, జయరామ్, మహేంద్ర, రామాంజనేయులు, మామిడికాయల హరి, శంకర్, ముని, చాంద్ భాషా, బుషభ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ధర్మవరం మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో పలు రకాల వ్యాధులతో బాధపడుతూ,ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది వైద్యం కోసం ఖర్చు చేసుకున్నవారు పలువురు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ముదిగుబ్బ మండలానికి చెందిన తుమ్మల పద్మావతమ్మకి టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో 58,000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును పట్టణ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ చౌదరి మాట్లాడుతూ ఎందరో పేదలు వైద్యం కోసం ఖర్చు చేసుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి కోసం సీఎంఆర్ఎఫ్ కింద ఖర్చు చేసిన డబ్బులు ప్రభుత్వమే తిరిగి చెల్లించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. పేదల కోసం అటు చంద్రబాబు నాయుడు స్థానికంగా పరిటాల శ్రీరామ్ కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో చింతపులుసు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మాజీ కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు మృతి

**- నివాళులర్పించిన పార్థసారథి**



**రొద్దం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నరసింహులు, ఈ చిన్నప్పయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి..



**రామగిరి మేజర్ న్యూస్** మండలంలోని పేరూరు గ్రామ సమీపంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ తెలిపారు. వివరాల్లోకెళితే పేరూరు గ్రామ సమీపంలో ట్రాక్టర్ నడుపుతున్న హెచ్ సాయి కుమార్ (వయసు 23 సంవత్సరాలు) తండ్రి పేరు హెచ్ మల్లేష్ ఈ ప్రమాదంలో ట్రాక్టర్ యదార్ధంగా తిరగబడటంతో సాయికుమార్ తండ్రి ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం నివేదిక రూపంలో సమర్పించబడతాయని ఎస్ఐ సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

## గంగలకుంట, గొందిరెడ్డిపల్లి గ్రామాల్లో ఘనంగా మొహరం



**రాప్తాడు మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని గంగలకుంట గొందిరె డ్డిప ల్లి గ్రామాల్లో మొహరం పండు గను గ్రామస్తులు సోమ వారం ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా పీర్ల చావడిలో ప్రత్యే క పూజలు నిర్వ హించి చక్కర చదివింపులు నిర్వ హించారు పేర్ల ను ప్రత్యేకంగా అలం కరించి గ్రామ పురవీధుల గుండా ఊరేగించి అగ్నిగుండ ప్రవేశం గావించారు గ్రామస్తులు భక్తులు ఈ సందర్భంగా మొక్కులు తీర్చుకున్నారు.

## అప్పుల బాధతాళ లేక రైతు మృతి



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు గ్రామానికి చెందిన రైతు కటిక గురుస్వామి రావు వయసు 55 సంవత్సరాలు అప్పుల బాధ తాళలేక సోమవారం ఉదయం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు . మరణించిన వ్యక్తికి సుమారుగా 11 ఎకరాలు భూమి వుంది అని గత నాలుగు సంవత్సరాల నుంచి తన తోటలో నాలుగు బోర్లు వేశాడని. వేరుశనగ టమోటా, వరి పండించేవాడని , పెట్టుబడి కోసం చేసిన అప్పులు ఆరు లక్షల దాకా ఉన్నాయని. వడ్డీకి తెచ్చిన అప్పులు తీర్చలేక సతమతం అవుతూ ఉన్నాడని. భార్య ఉషా బాయి పోలీస్ కంప్లైంట్ లో పేర్కొంది . ఆదివారం సాయంత్రం వరకు తోటలో పొలం పనులు చేశాడు. సోమవారం ఉదయం తోటలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని చనిపోయాడు. మృతుడికి పెండ్లి వయసు ఉన్న ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

www.suryaa.com

## బదిలీపై వెళ్లిన గ్రామ సచివాలయ ఉద్యోగులు




లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని పులమతి పంచాయ తీలో బదిలీపై వెళ్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులను సోమవారం ఘనంగా సత్కరించారు. స్థానిక సర్పంచ్ అశ్వర్థ నారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివా లయ ఉద్యోగులు పంచాయతీ ప్రజలకు చేసిన సేవలు అమోఘమని కొనియా డారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నారాయణప్ప, ఉప సర్పంచ్ అల్లా బకాష్, జిల్లా విద్యార్థి సంఘం నాయకుడు నాగ భూషణ్, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య, విఆర్ఓ రమేష్ బాబు, నాయకులు అంగడి కరియప్ప, రామాంజిన రెడ్డి, జెకె ప్రభాకర్, ఇతరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమ్మె ర్యాలీని జయప్రదం చేయండి

### – కార్మిక నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: – కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 9 వ తారీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, పిలుపునిచ్చారు. తూముకుంట పారిశ్రామిక వాడలో సోమవారం వివిధ పరిశ్రమల వద్దకు వెళ్లి సమ్మెకు సంబంధించినటువంటి కరపత్రాలను పంచిపెట్టారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల ను ప్రైవేటీకరణ ఆపాలని తదితర డిమాండ్లతో ఈనెల 9వ తారీఖున సమ్మెలో భాగంగా పారిశ్రామిక వాడలోనీ ఎస్. బి. ఐ బ్యాంకు సర్కిల్ నుండి చెక్పోస్ట్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా నాయకులు మారుతి రెడ్డి, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పి బాబు, నాయకులు నాగరాజు, పవన్, రాజు, సుహేల్, హనుమంతు, రమేష్ పాల్గొన్నారు.

## నల్లచెరువు తహశీల్దార్‌గా జమానుల్లా



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల నూతన తహసిల్దా ర్ గా టి.ఆర్.జమానుల్లా ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ కదిరి ఆర్డిఓ కార్యాలయంకు బదిలీపై వెళ్లారు. నూతన తహసిల్దార్ మాట్లాడుతూ సాధారణ బదిలీలో భాగంగా రామగిరి మండలం నుండి నల్లచెరువు తాసిల్దార్ కార్యాలయంకు వచ్చానని తెలిపారు. రెవిన్యూ సమస్యల పట్ల ఇటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అందు బాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులైన వారికి న్యా యం చేస్తామన్నారు. కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు స్వాగతం పలు కుతూ కృతజ్ఞతలు తెలిపారు. బదిలీపై వెళ్తున్న తాసిల్దార్ రవి కుమార్ కు దృ శ్యాలువలతో సన్మా నించారు. రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులో ఉన్న హరీష్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు సోమవారం హెడ్ కానిస్టేబుల్ మంజుల శక్తి యాప్ గురించి అవగాహన కల్పిం చారు. నేటి సమాజంలో ఆడపిల్లలపై జరుగు తున్న దాడుల గురించి వివరిస్తూ.. సమాజంలో ఎలా నడుచుకోవాలన్న దానిపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని మెలగాలని సూచించారు. తప్పు చేయకుండా చెడు జరిగితే తక్షణమే పోలీస్ వారికి శక్తి యాప్ ద్వారా సమాచారాన్ని చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎమ్మెస్ కిరణ్, పోలీసులు షోకత్ ఖాన్, చలపతి, తాజుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## లేపాక్షి సర్పంచ్‌ను పరామర్శించిన వైసీపీ నాయకులు



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో లేపాక్షి సర్పంచ్ ఆది నారాయణ భార్య రూతమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ కోలుకున్న సందర్భంగా విషయం తెలు సుకున్న వైసీపీ హిందూపురం మాజీ సమన్వయ కర్త కొండూరు వేణు గోపాల్ రెడ్డి సోమ వారం సర్పంచ్ ఆది నారాయణ నివా సానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎంపీపీ నారాయణ స్వామి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపి హనుమంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి, నవీన్, రావణ్, మైనార్టీ సెల్ ఇర్ఫాన్, షారుఖ్ ఖాన్, ఇర్ఫాన్ తదితర పార్టీ నాయ కులు ఉన్నారు.

## బాబు జన రంజక పాలనకు జనం నీరాజనం :ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

అగళి మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న జన రంజక పాలనకు జనం నీరాజనాలు పడుతున్నారని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు. సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం పీ.బ్యాడిగెర, కేంకేర,గాయత్రీ కాలనీ, ఉప్పర తోనసనపల్లి, హుల్లెకిర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తల్లికి వందనం, ఎన్టీఆర్ పింఛను డబ్బులు, ఇండ్లు, బీసీ కార్పొరేషన్ రుణాలు సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం తదితర సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు దరిచేరాయా లేదా నని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు రేషన్ సరుకులు, ఎన్టీఆర్ పింఛన్లు, తల్లికి వందనం ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే అందుతున్నాయని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలకు వెల్లడించారు. ఆగలి మండలంలో ఇప్పటికే అవసరం ఉన్న చోట పలు గ్రామాల్లో సుమారు 3 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని, నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో తాగునీటి కోసం కొత్త బోర్లను త్రవ్వించి నీటి సమస్యను తీర్చడం జరిగిందని, రైతులకు పశువుల షెడ్డులు, గ్రామ గ్రామాన పశువులకు తాగనీటి తొట్టెలు నిర్మించి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు రైతులతో మాట్లాడుతూ త్వరలోనే అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కేంకెర గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని వర్షం



వస్తే కారుతుందని నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు అడిగి తెలుసుకున్నారు ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు ముచ్చటించారు. మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణతో ఆప్యాయంగా మాట్లాడి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకొని టి స్వీకరించడంతో ఆ కుటుంబం వారు ఎంతో ఆనందపడ్డారు.. కష్టాల్లో ఉన్న ఇంటికి వచ్చి భరోసా నివ్వడంతో ఆ ఆనంద క్షణాలను భద్రపరచుకోవడానికి బాలకృష్ణ కుటుంబ సభ్యులు వారితో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ తిప్పేస్వామి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, డాక్టర్ కృష్ణప్ప తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : పేదల అభివృద్దే ధ్యే యంగా సంక్షేమం పథకాలను అమలు చేస్తోందని మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గీతా మందిరంలో కన్వీనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. 13 పంచాయతీల నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను చర్చించి, గ్రామ కమిటీల నియామకాలపై స్థానిక నేతలతో చర్చించారు. మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తోందన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కదిరి నియోజకవర్గంను అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మాజీ మండల కన్వీనర్ దాదెం శివారెడ్డి, జిల్లా మైనారిటీ నాయకులు బషీర్ అహ్మద్ మాజీ జడ్పిటిసిలు అబ్దుల్ ఖాదర్, నాగభూషణ్ నాయుడు, మాజీ ఎంపీపీ మాబుసాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్లు తవలం వేణు,



ఎద్దుల అంజనప్ప, కుండా వెంకట రమణ, సర్పంచులు హర్షవర్ధన్ నాయుడు, నాగరాజు, నాసు నరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ గుత్త ప్రసాద్, కిరణ్ నాయుడు. సతీష్ చౌదరి, ప్రసాద్ నాయుడు, గిలీట్ వెంకటరమణ, పి. కొత్త పల్లి వీర, బయరెడ్డి, జక్కా లక్ష్మీ నారా యణ, దేరంగుల తిరుపాల్, జే. రామాంజనేయులు, జయరాం రెడ్డి, మేకల వేణుగోపాల్ లతో పాటు కార్యకర్తలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా విఠోబస్వామి బ్రహ్మోత్సవాలు

పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని రంగ సుభేఫిర్కా భగవాన్దాస్ విఠోబస్వామి దేవాలయంలో విఠల రుక్మిణిదేవి సమేత విఠోబస్వాముల వారి బ్రహ్మోత్సవాలు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఏ క్రిష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా కొనసా గుతున్నాయి. సోమవారం వేదపండితులు మంత్రోచ్చారణల నడుమ స్వామి వారికి అభిషేకాలు, హెూమము, పూర్ణాహుతి, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ వేడుకల్లో ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఏపీ లేబర్



వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామి వారిని హనుమాన్ వాహనసేవ చేపట్టారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపె ట్టారు.

## ప్రాథమిక పాఠశాలకు ఫర్నీచర్ విరాళం

కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పి4-పాఠశాల మౌసదుపాయాలు యాలు కల్పన కార్యక్రమంలో భాగంగా సోమవారం కదిరి ఆర్టీసీ డిపో విశ్రాంతి అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్ స్కూల్ కు కావాల్సిన ఫర్నిచర్ ను కదిరి మండలం కాళసముద్రం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుభానుల్లా కు అంద జేశారు. గ్రామాలను దత్తత, పేదవారికి సహాయం, ప్రాథమిక పాఠశాలకు మౌళిక సదుపాయల కల్పన తదితర విషయాలలో తాను పాలుపంచు కుంటున్నదుకు ఎంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో హరిమోహన్ కుటుంబ సభ్యులు టీచర్ క్రిష్ణవేణి, ప్రశాంత్, లక్ష్మీసాయి, ఉపాధ్యాయులు మునేనాయక్, నూర్జహాన్, శారద, సత్యవతి, బికారి బేగ్, చలపతి, శేఖర్ రెడ్డి, రాం బాబు, అరుణ రేఖ, సాయమ్మ, దివ్యలు పాల్గొన్నారు.



## వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :వర్షాకాలం ప్రారంభమైందని గ్రామాలలో సీజనల్ వ్యాధు లు ప్రబల కుండా నివారణ చర్య లు తీసుకోవాలని వైద్య సిబ్బందికి పట్టణంలోని



మూర్తిపల్లి లో ఉన్న యూపీఎస్సీ యూనిట్ అధికారి దేవ్లా నాయక్ సూచించారు. సోమవారం యుపిహెచ్ సి నందు ఎంపీ హెచ్ఏ లతో సమా వేశం నిర్వహించారు. ఏఎన్ఎం వ్యాప్ నందు సెక్టార్ కంట్రోల్ హైజిన్ వాటికి సంబంధించిన నివారణ చర్యలు తీసుకోవాలని, శు క్రవారం డ్రైడే తప్పకు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రస్తుతం జూలై నెలలో డెంగు మహెూత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. హాస్టల్ విద్యార్థులకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ శశిధర్, సబ్ యూనిట్ పరిధిలోని ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

# ఆలూరుకి అరుదైన అవకాశం

**- సాంబదుకి అభినందనల వెల్లువ - అధినేత ఆదేశాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం**
**- పార్టీ బలోపేతానికి పని చేద్దాం - జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందాం**
**- వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎన్నారై వింగ్ గ్లోబల్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆలూరు సాంబశివారెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇప్పటికే ఆయన ఎన్నారై గ్లోబల్ వింగ్ కో-ఆర్డినేటర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు నూతనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా అనంతపురంలోని ఆయన నివాసంలో వైఎస్సార్సీపీ శ్రేణులు, అభిమానులు ఆలూరు సాంబశివారెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి, హర్షాతిరేకాలతో అభినందనలు తెలిపారు.పార్టీ అధిష్టానం తాత్కాలికంగా పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను పర్యవేక్షించాలని సూచించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించిన ప్రియతమ నాయకుడు, పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని



నిలబెట్టుకొని, పార్టీ అనుబంధ విభాగాల బలోపేతానికి, సంస్థాగత నిర్మాణాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ నేతల సహకారంతో తన సంపూర్ణ శక్తిని అంకితం చేస్తానని తెలిపారు.జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలన్న లక్ష్యంతో, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తతో ఐక్యతగా ముందుకు సాగుతానని, నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ బాధ్యతలో తన ప్రయాణంలో నిరంతరం ప్రోత్సహిస్తున్న పార్టీ నాయకత్వానికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

**పామిడి, మేజర్ న్యూస్:** ప్రజా సమ్యల పరిష్కారం వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ పేర్కొన్నారు. స్థానిక ఓ కన్వెన్షన్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారా యణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, డీఆర్వో మలోలా, ఎస్టీసీ మల్లి కార్జున, తిప్పేనాయక్, ఆనంద్, రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ మండలాలలోని పలు గ్రామాల నుంచి పలు



సమస్యలపై 567 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ వినతులపై అర్జీదారులు సంతృప్తి చెందేలా ప్రాధాన్యత కల్పిస్తూ మరోసారి రిపీట్ కాకుండా నాణ్యతగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అయితే కొన్ని సమ్యలపై అధికంగా వినతులు అందుతున్నాయని వాటిని కూడా పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. భూ సమస్యలు, అన్నదమ్ముళ్ళ మధ్య సమస్యలు తరుచు వస్తున్నాయని తెలిపారు. అలాంటి సమస్యలను తరుచు రిఫిట్ చేస్తూ అధికారుల సమయాన్ని వృధ చేయవద్దని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమం ద్వారా ఎన్నో ఎళ్ళుగా పరిష్కారం కానీ సమస్యలను పరిష్కారించేందుకు ఎంతో వీలవుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, తాసిల్దార్ షర్మిల, ఎంపీడీఓ తేజోత్స్న, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, లక్ష్మీనారాయణ రెడ్డి, సీఐ యుగంధర్, ఎస్ఐ రవిప్రసాద్ పాల్గొన్నారు.

# అరటి పరిశోధన కేంద్రం స్థల పరిశీలన చేసిన కలెక్టర్

తాడిపత్రి, మేజర్ న్యూస్ : అరటి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి మరియు పరిశోధన కొరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు కొరకు జిల్లాలోని తాడిపత్రి మండలం తలారి చెరువు సర్వే నంబర్ 18 నందు అనుకూలమైన స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. సోమ వారం ఢిల్లీ నుంచి విచ్చేసిన బిబిఎస్ఎస్ఎల్ ప్రతినిధి పరేష్ దేశాయ్ , రీస్ సెర్చ్ అండ్ డెవలప్మెంట్ ప్రతినిధి జయ ప్రకాష్, తెలుగు రాష్ట్రాల ప్రతినిధి ఇన్చార్జ్ తివారి మరియు అనంతపురం డివిజన్ రెవెన్యూ అధికారి కేశవ నాయుడు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. భారతదేశ కేంద్ర ప్రభుత్వం అధీనంలో పనిచేస్తున్న భారతీయ బీచ్ సహకారి సమితి లిమిటెడ్ ( బి బి ఎస్ ఎస్ ఐ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు వివిధ పంటల విత్తనాభివృద్ధి కొరకు ముఖ్యంగా అరటి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి , పరిశోధన కొరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రతిపాదనలు పంపడం జరిగింది. అలాగే అనంత పురం జిల్లా నందు ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టర్ కు సూచనలు జారీ చేసిన నేపథ్యంలో నేడు పలు గ్రామాల స్థలాలను పరిశీలించి కేంద్ర సంస్థకు అనుకూలమైన విధంగా భూములను కలెక్టర్ పరిశీలించారు. 50 ఎకరాలలో అరటి



టిష్యూ కల్చర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రతినిధుల బృందం తో మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్రం ఏర్పాటు లో భాగంగా ప్రభుత్వానికి భూ సేకరణ ప్రతిపాదనలు పంపవలసి ఉన్నందున ప్రస్తుత స్థలాల ప్రాంతాలలో నీటి సౌకర్యం విద్యుత్ సరఫరా, రోడ్డు వసతి, నేల సామర్థ్యం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు అంతేగాక తాడిపత్రి ప్రాంతం నుండి అరటి పంట ఎగుమతి కొరకు రైల్వే సౌకర్యం కూడా ఉందని బృందానికి వివరించారు. కలెక్టర్ పర్యటనలో తాడిపత్రి తాసిల్దార్ సోమశేఖర్, మండల సర్వేయర్ రామ్మోహన్, పలువురు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



**విలేకరులు కావలెను**
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు







# కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో గోనుగుంట్ల జన్మదిన వేడుకలు

**-పల్లకి సేవ నిర్వహించిన సూరి అనుచరులు**
**-కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు**
**-రోగులకు పాలు బ్రేడ్లు పంపిణీ**





**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఉయ్యాలోత్సవం పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ క్రైప ద్వారకనాథ్ శర్మ మాజీ ఎంఎల్ఏ గొనుగుంట్ల సూర్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానుల సమక్షంలో పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. గోనుగుంట్ల అభిమాను లు, సన్నిహితులు, అనుచరుల మధ్య ఉయ్యాలోత్సవంతో పాటు పల్లకి సేవ వంటి కార్యక్రమాల పల్లకి సేవ ఉత్సవానికి ఉభయ సేవ కర్తలుగా గోనుగుంట్ల సూర్యనారాయణ వీరి ధర్మపత్ని నిర్మల కుమారుడు నితిన్ సాయి మరియు కుటుంబ సభ్యులు పేరిట అర్చనలు నిర్వహించారు. అంతకు మునుపు వరదాపురం సూరి వ్యక్తిగత కార్యాలయంలో రేగాటిపల్లి చిలకం సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో బర్త్డే కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. చిలకం సూర్యనారాయణ రెడ్డి, సాహెబ్బీ ,పద్మావతి, గొల్ల నారాయణ స్వామి యాదవ్. ఎంకే కాలువ అంజన్ రెడ్డి, బోడగల గిరిధర్, మురళి, అప్ప స్వామి, సుబ్బారావు పేట గంగాధర్, సుజాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో గల అంబేద్కర్ సర్కిల్ నందు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాలూకా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రుద్ర పోగు సురేష్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు పలకల ఆంజనేయులు హాజరై మాదిగల కుల బాంధవుల సమక్షంలో బాన సంచారాలు పేలుస్తూ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి మంద కృష్ణ మాదిగకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75ఏళ్లు పైబడినప్పటికీ మాదిగలు అభివృద్ధికి నోచకపోవడంతో పాటు స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడేవారని తెలిపారు. మాదిగలను దృష్టిలో ఉంచుకొని గత 31సంవత్సరాల క్రితం ఎంతో దృఢ సంకల్పంతో మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి మాదిగలను అన్నింటిలో చైతన్యపరిచి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. గతంలో మాదిగలను చులకనగా చూసేవారని అదే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ నుండి మాదిగలకు అన్ని రంగాల్లో గౌర మర్యాదలు దక్కుతూ వారి హక్కులు విధులు పొందుతున్నారన్నారు. మందకృష్ణ మాదిగ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కూడా ఎంతగానో కృషి చేశారని ముస్లిం మైనార్టీలను అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. దేశంలో ఎస్సీలుగా పిలువబడే కులాలు చాలా ఉన్నాయని వారందరికీ ప్రభుత్వ రిజర్వేషన్లు ఒకేలా ఉండడంతో మాదిగ కులస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అన్నింటిలో వెనకబడిన మాదిగలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించాలని ఏబిసిడి వర్గీకరణకు వర్గీకరణకు శ్రీకారం చుట్టి వాటి అమలు కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం జరిగిందన్నారు. ఇలా మాదిగల అభ్యున్నత కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి మాదిగల గుండెల్లో స్థిరస్థాయిగా మందకృష్ణ మాదిగ నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్ ఆంజనేయులు, నరసింహులు, పులమతి నారాయణ, శ్రీరాములు, మద్దిపి అశ్వర్త, దళిత నాయకులు మోద శివ, జయ సింహా, టైలర్ గంగాధర్, ఎం ఈ ఎఫ్ నాయకులు రామకృష్ణ, బాబయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, కిరణ్ ఓబులేష్ డి హెచ్ పి ఎస్ మడకశిర హనుమంతు, ముస్లిం నగర అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**తాడిపత్రి,మేజర్ న్యూస్** తాడిపత్రి పట్టణంలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ కన్వీనర్ పీవీ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు బిజెపి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తో కలసి గర్భిణీలకు, బాలింతలకు పాలు,బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ రంగనాథరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దిరాజు,మాజీ పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, చెన్న రంగనాయకులు, బిజెపి రూరల్ మైనార్టీ అధ్యక్షులు జమాల్ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు..



## ఓబులేసుని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**మాజీ మంత్రి. పల్లె రఘునాథ్ రెడ్డి**



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి వద్ద గల ఓబులేసు ని కొండ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి పల్లె రఘు నాథ రెడ్డి అన్నారు. తొలి ఏకాదశి సోమవారం ఓబులేసుని ఆలయాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సందర్శించారు. మాజీ మంత్రికి ఆలయ పూజారులు,ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఓబులేసుని స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు . ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున తగిన సహాయ సహకారాలు అందిస్తానని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు, వాసు దేవా రెడీ,సూర్యనారాయణ రెడ్డి దయ్యాల ఉమాపతి, పి రంగారెడ్డి, ఈడిగ రామప్ప, ఓబులేసు, రామచంద్రరెడ్డి, గూడూరు ఓబులేసు, శంకర్, చెన్నయ్య, ఆనంద, ఓబుల్ రెడ్డి, తదితులున్నారు.

## ఇతరుల భూమిని ఆక్రమించుకున్న గాజుల భాస్కర్





**జిల్లా ఆధ్యాత్మికం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సోమందేపల్లి గ్రామ సమీపంలో బెంగళూరు హిందూపురం వెళ్లే రహదారిపై ప్రక్కన ఉన్న మరెప్ప స్వామికి చెందిన భూమిలో మూడు రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన భాస్కర్ మాజీ ప్రభుత్వ ఉద్యోగి సదరు భూమిలో రేకుల షెడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది ఆ దారి అంటూ వెళ్తున్న ప్రజలు చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై సీనియర్ పాత్రికేయులు గాజుల మరెప్పకు చెందిన భూమిలో భాస్కర్ అక్రమంగా ప్రవేశించి రేకుల షెడ్డు నిర్మించుకోవడం చెటవిరుద్ధమని ఆదారంట వెళ్తున్న ప్రజలు చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై మరియప్ప స్వామి మాట్లాడుతూ భాస్కర్ కు సదర భూమిలో సెంటు భూమి లేకున్నప్పటికీ నాకు చెందిన భూమిలో అక్రమంగా ప్రవేశించి రేకుల షెడ్డు ని నిర్మింప చేయడం మంచి పద్ధతి కాదని ఇదే విషయంపై మరెప్ప సోమందేపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లి సబ్ ఇన్స్పెక్టర్ కి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని మరియప్ప స్వామి తెలిపారు. ఇదే విషయంపై సోమందేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ స్పందించి మరెప్పకు చెందిన భూమిలో రేకుల షెడ్డు నిర్మాణ పనులను చేపట్టిన గాజుల భాస్కర్ అతని అనుచరులపై శాఖపరమైన తీసుకోవాల్సిన అవసరం ఉందన్నడంలో ఎలాంటి సందేహం లేదు. కావున ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి మరెప్పకు చెందిన వ్యవసాయ భూమిలో కి మాజీ ప్రభుత్వ ఉద్యోగి గాజుల భాస్కర్ అతని అనుచరులపై సంబంధిత అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకొని సీనియర్ పాత్రికేయులు గాజుల మరెప్పకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తారని పలువురు ఆశిస్తున్నట్ల తెలుస్తుంది.

## నేడు వైయస్సార్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**-వైకాపా కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమం జయప్రదం చేయండి**
**-యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో వైకాపా యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి అన్నారు . సోమవారం స్థానిక వైయస్సార్ కూడలి వద్ద నేడు వైయస్సార్ జయంతి సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరం ఏర్పాట్లను వైకాపా యువజన విభాగం నాయకులు లింగారెడ్డి , గంగుల సుధీర్ రెడ్డి , హరినాథ్ రెడ్డి ,అమర్నాథ్ రెడ్డి లు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పర్యవేక్షణలో నియోజకవర్గ కేంద్రంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానిక పంగల్ రోడ్డులో విన్సెంట్ డి పాల్ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నియోజకవర్గ నాయకులు బోయ రామాంజనేయులు , వార్డు మెంబర్ జయన్న , యూత్ కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి, మాజీ కన్వీనర్ జూటూరు శేఖర్, నరేష్ ,ఇలకుంట్ల అమర్నాథ్ రెడ్డి, నాగరాజు, ఎస్సీ విభాగం నాయకుల లక్ష్మన్న తదితర వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## విద్యుత్ అధికారులు వెంటనే స్పందించాలి : సిపిఐ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ లైన్లనుంచి పెను ప్రమాదం పొంచి వుందని ప్రజల ప్రాణాలను రక్షించండని విద్యుత్ అధికారులకు సిపిఐ నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని దేవరాజు ఇంటిపై విద్యుత్ వైర్లు రెండు అడుగుల ఏత్తులో వుండి చిన్నపాటి వర్షం వచ్చినా ఇంటికి విద్యుత్ వస్తోందని వెంటనే అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్తంభం ఎర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజు, పెద్దన్న, దావీద్ ,దేవరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## లేపాక్షిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద. సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్స వాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీ ఎస్ నాయకులు నారాయణ, ఎం.ఆర్ ఓ నరసింహులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషను ఒక వర్గం వారే లబ్ధి పొంది ఆర్థిక, సామాజిక , రాజకీయ రంగాల్లో రాణించాన్నారు. ఈ నేపథ్యంలో మంద కృష్ణ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేసి సాధించార న్నారు. ఈ వర్గీకరణ ఫలాలు ఎస్సీల్లో వెనుకబడిన వారు లబ్ధి పొందడానికి అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి 31సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ సర్కిల్ నందు మాదిగ దండోరా జెండా ఆవిష్కరణ కోసం దిమ్మెను ఏర్పాటుచేసి దండోరా జెండాను ఆవిష్కరించారు. అనంతరం తమ జాతి నేత పద్మశ్రీ అవార్డు గ్రహీత, మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని, నాయకులు కేక్ కోసి తమ జాతి నేతకు పుట్టి నరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయ కులు మాట్లాడుతూ, మాదిగ జాతి ఆత్మగౌరవంగా సమాజంలో తలెత్తుకొని సగర్వంగా ఉండడా నికి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించినట్లు వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, రామాంజనేయులు, సీనియర్ నాయకులు, అంజినప్ప, సూర్య నారాయణ, ఎర్రదొడ్డప్ప, భావన, కిష్టప్ప, నరసింహులు, పలక గంగన్న, శ్రీనివాసులు, మార్కెట్ అంజి, పకీరప్ప, ఆనంద్, యువ నాయకుడు లక్ష్మీపతి, ఈశ్వరయ్య, ఎంఈఎఫ్, నాయకులన్నారు.

## ఘనంగా చింతమానికుమార్ జన్మదిన వేడుకలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పసులూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కుమారుడు చింతమాని కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరి గాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కాటప్ప గారి రామ లింగారెడ్డి లు యువ నాయకులు కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలని వారు కుమార్ కి సూచించారు. కార్యక్రమంలో దొడ్డి ఈశ్వరయ్య, కాటమయ్య, చెన్నమయ్య, మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

అమరాపురం మేజర్ న్యూస్ జులై 07: మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముంబాగాన ఉన్న అంబేద్కర్ స్మృతి వనం నందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగోవనపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ రుద్రపోగు మరియు జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షులు నరసింహులు, తాలూకా అధ్యక్షులు గంగాధర్ ఆదేశాల మేరకు ఘనంగా 31వ ఆవిర్భావ దినోత్సవంను ఏర్పాటుకు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత పీడిత సామాజిక వర్గాన్ని చైతన్య పరుస్తూ ఆర్థిక అభివృద్ధికి పురుడు పోసుకుంటున్న దళిత సమాజం తలెత్తుకొని జీవించగలిగే కాలం రానే వచ్చిందని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న కు జాతి రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు జయ కుమార్, నారాయణప్ప, కంచప్ప, తిప్పయ్య, సురేష్, రామచంద్రప్ప, చన్నప్పమంజునాథ్, మూర్తి, నాగరాజు, నరసింహమూర్తి మల్లేష్ వర్మ పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్‌ను విడుదల చేయాలి

### – పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలి
### – ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు నరసింహమూర్తి శేషం మహేంద్ర



హిందూపురం మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ లు, విద్యా దీవెన బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 ల రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక పట్టణం లోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహమూర్తి, శేషం మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 6400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకా యిలు, కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువ గలం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నెల రోజుల లోపే విద్యార్థుల కష్టాలు తీరుస్తాము విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం పరిపాలన బాగా జరిగిందని సంబరాలు చేసుకుంటున్నారు తప్ప విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మొదటిలో విద్యార్థులకు కావాల్సింది 6400 కోట్ల రూపాయలు అయితే 600 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు.బడ్జెట్ సమావేశాలలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయి లకు రూ .2600 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం నాయకులు సంబరాలు జరుపుకున్నారు . కానీ నేటికీ 2600 కోట్ల రూపాయల డబ్బులు విద్యార్థుల ఖాతాలలో జమ కాలేదని పేర్కొన్నారు. కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమైన తప్ప విద్యార్థుల ఖాతాలలో డబ్బులు జమ కాలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు తమ కోర్స్ పూర్తిచేసుకుని ఫీజు రియంబర్స్మెంట్ అందక సర్టిఫికెట్లు కళాశాల లోనే ఉండిపోవడం వలన విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినా కూడా వారు ఉద్యోగాలకు వెళ్లలేక వదులుకోవాల్సిన పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చిందని తెలిపారు.. కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులకు వెళ్లలేక కూలీనాలీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు.. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ 77 వల్ల ఉన్నత చదువులు చదవాలనుకుంటున్న విద్యార్థుల ఆశలు ఆవిరవుతున్నాయని పేర్కొన్నారు గతంలో పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేసేది కానీ జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలో చదివే వారికి మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయడం జరుగుతోంది దానివల్ల చాలామంది ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ రూ.4600 కోట్లు విడుదల చేయాలని పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహమ్మద్ అలీ, అబ్బాస్, వంశి,మహేష్, మౌలా, అభి, చంద్ర,కార్తీక్, నవీన్,ఆదర్శ్, ప్రభాకర్, అఫ్సాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాలునికి ఆర్థిక సాయం



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని త్యాగరాజనగర్ లో కొద్దిరోజుల నుండి ఇద్రైతుల్లా, సల్మా వారి కుమారుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు.ఆ వ్యాది నుండి బయట పడటానికి చాలా డబ్బు అవసరం,ఈ విషయం తెలుసుకున్న ఏ హెచ్ ఓ ఫౌండేషన్ సభ్యులు వెంటనే తమకు తెలిసినవారితో సమస్యను తెలియజేసి రూ.33150 వరకు జమ చేసి వారి తల్లితండ్రులకు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ మా ఒక్కరి వల్లే వ్యాధి పరిష్కరం అవుతుందని అనుకోవటం లేదు మన లాంటి వారు ఎంతో మంది సహాయం చేస్తేనే ఆ బాబు ఆరోగ్య సమస్య పరిష్కరానికి దారి తీసి వ్యాధి నయం అవుతుంది ,ఈ సహాయం వల్ల అదన్ అనే బాబుకి ఆపరేషన్ సక్సెస్ అయ్యి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ,ఇలాంటి కష్టాలనుండి దూరంగా మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆ దేవుడ్ని మనస్పూర్తిగా కోరుకోవాలని తెలిపారు .ఈ సహాయం చేయడనకి గల ముఖ్య ఉద్దేశంఆ పసిపిల్లడి జీవితం కోసం తమ జీవితాలను దార పోసిన తల్లితండ్రుల మోహంపై చీరనవ్వును చూడాలని" ఏ హెచ్ ఓ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చారు .ఈ సమస్య తెలియజయగనే మాకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరు న హృదయపూర్వక ధాన్యవాదములు..మీ లాంటి వాళ్ళు మాకు తోడు ఉన్నంతవరకు ఏ హెచ్ ఓ ఫౌండేషన్ సహాయం చేయడంలో వెనిక్కి పోయే పరిస్థితి ఉండదని,రాదని గర్వంగా తెలియజేస్తున్నామని హిందూపురం ఏ హెచ్ ఓ ఫౌండేషన్ అధ్యక్షులు బాలు, టీం సభ్యులు బాలాజీ, బాబా సుహెల్ ,దేవా, ప్రదీప్ , సిద్ధిక్ బాలాజీ తదితరులు తెలిపారు.

## మోకాళ్లపై నిరసన తెలిపిన పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్లు విడుదల చేయాలని, పీజీ విద్యార్థులకు ఉరితాడుగా మారిన జీవో నెంబర్ 77 ని రద్దుచేసి ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ ని వర్తింపజేయాలని, ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక సదుపాలు కల్పించి హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు అర్ధ నగ్నంగా మోకాళ్ళ పైన నడుస్తూ వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి బాబావలి ,ఉమేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా హిందూపురం పట్టణంలో అంబేద్కర్ సర్కిల్లో మోకాళ్లపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని సత్యసాయి జిల్లాలో ఫుడ్ పాయిజన్ జరిగిన కూడా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఉండడం సమంజసం కాదని, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి ,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ను ఆపాలి షరతులు లేకుండా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకపోతే 10 వ తేదీన చలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భగత్ రాజావారు, జిల్లా కమిటీ సభ్యులు అనుదీప్, నాగేంద్ర, సాయిరాం, జగదీష్ ,పట్టణ నాయకులు మహేష్, విన్నీ ,సంతు ,గణేష్, అనిల్ ,బాలాజీ, ఉబేదుల్లా ,దివాకర్ ,మనోజ్, సంతోష్, లిఖిత్ ,లక్ష్మీపతి, నవ తేజ్ పాల్గొన్నారు.

# ఎస్సీల భూములను ఆక్రమించుకున్న వారిపై కేసు నమోదు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు మండలం హంపాపురం గ్రామానికి చెందిన దళిత రైతు కేశగల్ల నారాయణస్వామికి చెందిన భూమి పాస్ పుస్తకాలను మౌనగిరి క్షేత్ర వ్యవస్థాపకులు ఈశ్వరయ్య లెక్చరర్ రిటైర్డ్ దళితులకు చెందిన భూములను డ్రిప్పు పైపులు ఇప్పిస్తానని పాస్ బుక్కులు జిరాక్స్ తీసుకొని, ఆ భూములను తమ అనుచరుల పేరు మీద ఆన్లైన్ చేసుకున్నారని, అడిగితే దళిత రైతులపై దౌర్జన్యం చేస్తున్నారని, తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకు దళిత సంఘాల నాయకులు వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న మాట్లాడుతూ అక్రమంగా ఆన్లైన్ చేసుకోవడం పాస్పుక్కులు తెప్పించుకోవడం, అధికారులను తప్పదో పట్టించి దళితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. గతంలో కూడా పోలీస్ కంప్లైంట్ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించకుండా నిర్లక్ష్యంగా ఉండడంతో తిరిగి ,గత శనివారం ఈశ్వరయ్య కొడుకు మధుర్ నాథ్ దళిత రైతు నారాయణస్వామిపై కులం పేరుతో దూషించారని, తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, ఎస్సే ఎస్ టి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగ రామాంజనేయులు, ఎమ్మెస్ సేపు యువ నాయకులు శివశంకర వరప్రసాద్, మురళి, ఉడుముల రామ కృష్ణ, బాది త రైతు కేశవల్ల నారాయణస్వామి, ప్రసాద్, పాల్గొన్నారు.

# యువతకు కువైట్‌లో నిర్మాణ రంగ ఉద్యోగావకాశాలు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సం, ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు థట్ వారి భాగస్వామ్యంతో కువైట్‌లోని నిర్మాణ రంగంలో నైపుణ్య ఉద్యోగాల కోసం అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల కార్యక్రమాన్ని ప్రారంభించాయని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి చెందిన అనుభవజ్ఞులైన నిర్మాణ కార్మికులకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనిలో భాగంగా."సిరామిక్ ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ లేదా సీలింగ్ వర్క్‌లో డిప్లొమా కలిగి ఉండి, 3-5 సంవత్సరాల అనుభవం ఉన్న 25 నుండి 50 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన పురుష అభ్యర్థుల నుండి 2 సంవత్సరాల కాంట్రాక్ట్ ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. నెలకు 200 నుండి 250 వరకు కువైట్ దీనార్లు (సుమారుగా ?56,000 నుండి ?70,000 వరకు) జీతం ఉంటుందని, వీసా ప్రాసెసింగ్, విమాన టికెట్లు, వైద్య సదుపాయాలు, నివాసం వంటి ఏర్పాట్లను కంపెనీ వారు చెల్లిస్తారన్నారు. హెల్ప్‌లైన్ నెంబర్ 9988853335 లో సంప్రదించవచ్చు అని, ఈనెల 12 లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు.

# మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామ పంచాయతీ దిగువ గూటిబైలు గ్రామంలో సోమవారం మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గొందిపల్లి రెడ్డెప్ప అధ్యక్షతన, భారతీ య జనతా పార్టీ సత్యసాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయ రాములు ఆధ్వ ర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేకు కట్, చేసి చిన్న పిల్లలకు పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల ప్రజా జీవితం 30 ఏళ్ల సామాజిక ఉద్యమం, అంటరాని జాతికే ఆత్మగౌరవం నేర్పిన మహానేత అని,ఆరోగ్యశ్రీ పథకం సృష్టి కర్తగా వికలాంగుల పెన్షన్ల ప్రదాతగా ,వృద్ధులు, వితంతువు, బతుకులకు దిక్కై తెలంగాణ అమరుల కుటుంబాలకు భరోస అయిన వ్యక్తిగా ఉన్నా రని అలాగే తెల్లరేషన్ కార్డుదారుల అన్నం మెతుకై ప్రజలు చేత మంచి పేరు తెచ్చు కున్న వ్యక్తనీఆడ బిడ్డలకు సాంఘిక భద్రత సాధించిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అదే కాకుండా తెలంగాణలో జరిగిన లక్షలాది మంది మహా సభలో సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృష్ణ మాదిగను అక్కున చేర్చుకొన్నట్లు తెలిపారు. దేశ అత్యున్నత పుర స్కారం పద్మశ్రీ అవార్డు రావడం సంతోషక రమైన విషయం అన్నారు. పుట్టిన రోజు వేడుకలలో వేమనారి, రామాంజులు, ఆంజనేయులు, సాంబశివ, రాజు,లోకేష్, రమణమ్మ,ఆదెమ్మ, ఆంజనమ్మ, సన్నీ, ఆది లక్ష్మమ్మ, హర్ష, పాల్గొన్నారు.

# 9లోగా పోస్టల్, బ్యాంకు ఖాతాలకు ఎన్‌పిసిఎల్ లింక్ చేసుకోవాలి

## - జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి బి. రామాంజనేయులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి విద్యార్థులకు అమలు చేస్తున్న తల్లి వదనం పథకం అర్హత కోసం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు తప్పనిసరిగా తమ పేరు మీద ఈనెల 9 లోగా తప్పనిసరిగా బ్యాంకు ఖాతా, లేదా పోస్టల్ ఖాతాను తెరిచి, ఎన్పీసీఎల్ లింకు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి బి. రామాంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాతాను ఎన్‌పీసీ ఎల్ లింక్ చేయించుకోవడం ద్వారా మాత్రమే తల్లికి వందనము పథకం ప్రయోజనాలు అందుతాయని తెలిపారు.ఈ పథకం పై విద్యార్థులకు అవగాహన కల్పించేలా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవసరమైన మార్గనిర్దేశనలు జారీ చేయాలన్నారు. సమీప పోస్ట్ ఆఫీసు సిబ్బందిని సంప్రదించి, కళాశాలలలోనే ప్రత్యేక శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు ఖాతా తెరవడానికి , ప్రభుత్వ పథకం లబ్ధి పొందడానికి చర్యలు తీసుకోవాలని కళాశాలల యాజమాన్యాలకు సూచించారు.

# అనంతలో ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ జన్మదిన వేడుకలు

## - ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు - అందుల ఆశ్రమంలో అన్నదానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను సోమవారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంజీఏఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాలుగవ రోడ్డు లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమంలో ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అంధులకు మాంసాహార విందును ఏర్పాటు చేశారు. వికలాంగుల హక్కుల కోసం వారి పింఛన్ల పెంపుదల కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ గ చేసిన పోరాటాల ఫలితంగా వికలాంగులకు పెన్షన్ రూ .6000 రూపాయలు పెన్షన్ వస్తున్నదని అంధ వికలాంగులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతపురం మున్సిపల్ కార్యాలయం, సంగమేశ్ సర్కిల్, అశోక్ నగర్ సర్కిళ్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 30 ఏళ్ళు పోరాటాలు చేసి, ఎస్సీ వర్గీకరణ సాధించిన గొప్ప నాయకుడు మంద కృష్ణ మాదిగ అని నేతలు కొనియాడారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన ఉద్యమా ల వల్లనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారనీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఇన్ ఛార్జ్ ముమ్మడి వరకు చిన్న సుబ్బారావు , ఎం ఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ , ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్పగారి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ , యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీనా, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, మా దిగ మహిళా నేతలు స్వతంత్ర కుమారి, శాంతమ్మ, పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు నాయకులు ఘనంగా నిర్వహించి, సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్, మాదిగ ఉద్యో గుల సమైక్య జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్ మాట్లాడుతూ మాదిగ హక్కుల కోసం అహర్శలు పోరాటం చేశారని తెలిపారు. కోటి మంది మాదిగల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది.30 లక్షల మంది వితంతువుల కన్నీళ్లు తుడిచింది60 లక్షల మంది ముసలి వాళ్లకు భరోసానిచ్చిందన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, మేం ముందడుగు వేయా లి. ఉద్యోగుల సమైక్యం సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ కార్య క్రమంలో ఎంఈఎఫ్ నాయకులు ఆనంద్ కదిరి డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివా సులు, చిన్నప్పయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పలక ఆంజనేయులు,ప్రభాకర్, పుల్లన్న, తిరుపాల్, వేమనారాయణ, బురుజు, ఆంజనే యులు, పక్కీరప్ప, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు చింతా నాగరాజు, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు నాయక్, రవి నాయక్, అనిల్ నాయక్, రాజు, శీనా, అనుదీప్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులకు చీరలు పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిట బుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్ర మం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి, ఆర్ఎంవో డాక్టర్. జి.హేమలత సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటరీ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు మహాలక్ష్మి టెక్స్టైల్స్ వారి అమ్మ నెనుభాయ్ త్రిలోక్ చంద్ మరణించి సోమవారానికి నెలరోజులు పూర్తి అవుతున్న సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం మహిళా శానిటరీ వర్కర్స్ కి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. మన మధ్య లేని వ్యక్తి జ్ఞాపకార్థం ఏదైనా ఒక మంచి కార్యక్రమం చేపడితే ఆ వ్యక్తి యొక్క మనసు సంతోష పడుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ మహిళా శానిటరీ వర్కర్స్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇలాంటి వారి సేవలు గుర్తించి వీలున్న ప్రతి ఒక్కరూ వారికి ఏదో ఒక రూపంలో సహాయం అందించాలన్నారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో 25 మంది మహిళా శానిటరీ వర్కర్స్ కు పసుపు కుంకుమ చీరలు అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సాయి పల్లవి, నాగరాజు, రాము, సరస్వతి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూమి సమస్యను పరిష్కరించాలని వికలాంగుడి విన్నపం



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: తనకు వారసత్వంగా ఉన్న భూమిని కొందరు 1 బి పాస్ పుస్తకాలు అక్రమంగా పేరు నమోదు చేసుకుని తనకు అన్యాయం చేస్తున్నారని వికలాం గుడు ఉత్తప్ప యాదవ్ అధికారులకు విన్నవించుకున్నాడు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్లో ముదిగుబ్బ మండలం బి. కొట్టాల గ్రామానికి చెందిన చిన్న ఉత్తప్ప యాదవ్ ఈ మేరకు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బ్రహ్మదేవరమర్రి రెవిన్యూ గ్రామ పొలంలో తనకు వారసత్వంగా వచ్చిన 16.07 ఎకరం భూమి కలదు అన్నారు. ఈ భూమి తన అమ్మ నుంచి వారసత్వంగా వచ్చిందన్నారు. ఆ భూమికి వారసులైన నాతోపాటు తన సోదరుడు పెద్ద ఉత్తప్ప చాలా ఏళ్లుగా ఆ భూమిని సాగు చేసుకుంటున్నాము అన్నారు. అయితే ఈ భూమిని పుల్లన్న భార్య నాగమ్మ పేరుమీద 1 బి లో నమోదు చేసుకుని అక్రమంగా పాస్ బుక్కులు సృష్టించారన్నారు. వీరి పేర్లను 1 బి లో తొలగించి మా అమ్మ నుంచి సంక్రమిత ఆస్తిని మాకు కేటాయించాలని జాయింట్ కలెక్టర్ ని కోరా మన్నారు. మా గ్రామానికి చెందిన ఆదినారాయణ యాదవ్, శంకర్నారాయణ, నారాయణస్వామి, సూర్యనారాయణ తదితరులు ఆ భూమిలోకి అన్నదమ్ములము అయిన మా ఇరువురిని రానివ్వకుండా ఆ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి వారే ప్రస్తుతం ఖరీఫ్ సాగు కొరకు భూమిని దుక్కి దున్నారు. ఇది ఏమని అడగగా అసభ్య పదజాలంతో దూషిస్తూ మారునాయుధాలతో మాపై దాడికి యత్నిస్తున్నారని ఉత్తప్ప యాదవ్ వాపోయాడు. వారి నుంచి మాకు ప్రాణహాన్ని పొంచి ఉందని తమకు రక్షణ కల్పించి మా భూమి మాకు ఇప్పించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఇదే విషయమై జిల్లా ఎస్పీ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మండ్లిపల్లి వద్ద సోమవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పిన సంఘటనలో కదిరి పట్టణానికి చెందిన మహమ్మద్ అబుజార్ కు కాలు విరగగా, తన్వీర్ తలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వందేమాతరం టీం వెంటనే స్పందించి ఉచిత అంబులెన్స్ లో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారి కుటుంబీకులు వందే మాతరం టీంకు కృతజ్ఞతలు తెలిపారు.



## మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు

### – ముఖ్యమంత్రిని కలిసే అవకాశం ఇవ్వాలని ఎస్పీని కోరిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు.

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి బీసీ ఎస్సీ ఎస్టీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్సీ జనసంగ్ జాతీయ అధ్యక్షుడు దాసగాని కుల్లాయప్ప, బీసీ సమన్వయ కమిటీ అనంతపురం జిల్లా చైర్మన్ సాకే ఆదినారాయణ, రాష్ట్రీయ భీం సేన వ్యవస్థాపక అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారు. వీరు పుట్టపర్తిలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి జూలై 14 వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీల సమస్యలపై చేపట్టే ర్యాలీకి అనుమతులు కావాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కుల్లాయప్ప మాట్లాడుతూ.. అనంతపురంలోని ఆలమూరు వద్ద ఎస్సీ ఎస్టీ బీసీల భూములను ఆక్రమించుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆయన ఇబ్బందులు తాలలేక కొందరు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. మరికొందరు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని వాపోయారు. అదేవిధంగా ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పై దౌర్జన్యానికి దిగుతున్నారని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీల ఎదుగుదలను ఆయన ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ఒక విద్యావేత్త అని చెప్పుకుంటున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీలను ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఆయనపై జులై 10వ తేదీన కొత్తచెరువుకు వస్తున్న సీఎం చంద్రబాబు నాయుడును కలిసి ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు

## నేడు మొక్కలు నాటే కార్యక్రమం



రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని రామినేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని రైతుల పొలంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 147 ఎకరాల్లో పండ్ల మొక్కల పెంపకానికి సంబంధించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు రామనేపల్లి గ్రామ రైతు శ్యామల పొలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు

## వైయస్సార్ జయంతి వేడుకలకు తరలిరండి

నల్లమాడ, మేజర్ న్యూస్ :దివంగత నేత, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను నేడు నల్లమాడలో వైయస్సార్ సర్కిల్లో భారీ ఎత్తున నిర్వ హిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పౌరకల రమణ, చిట్టిబాల ఆది నారాయణ రెడ్డిలు తెలిపారు. మండలంలో ఉన్న వైఎస్ఆర్సిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయంతిని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మానికి పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన మొహరం వేడుకలు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాల్లో కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్న మొహరం వేడుకలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుండి పీర్ల స్వాములు గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో సాయంత్రం పీర్ల స్వాములు అగ్నిగుండం ప్రవేశం చేశాయి. అనంతరం జలధి కి తరలి వెళ్లాయి. భక్తులు పెద్ద ఎత్తున పీర్లచావిటి వద్దకు చేరుకొని చక్కర చదివింపులు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలి

### – జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి, డీహెచ్పీఎస్, దళిత సంఘాల డిమాండ్

మడకశిర మేజర్ న్యూస్ : శ్రీసత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని బిఆర్ డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ లో జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు నరసింహామూర్తి ఆధ్వర్యంలో విజయవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేటికరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూమడకశిర పట్టణంలో జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్,'మరియు డిహెచ్ పీఎస్, దళితసంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, విజయవాడలో అంబేద్కర్ స్మృతి వనాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తూ విడుదల చేసిన జీవో పత్రాలను చించివేసి దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అంబేద్కర్ స్మృతి వనాన్ని ప్రైవేటుకరణం చేస్తూ వ్యాపార కేంద్రంగా మారుస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో దళితుల ఆత్మ గౌరవం కోసం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 400 కోట్లకు పైగా ఖర్చుపెట్టి అంబేద్కర్ స్మృతి వనాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తూ గతంలో దళితులను కించపరిచే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. స్మృతి వనంగా కొనసాగించాలని డిమాండ్ లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తూ నిరసన కార్యక్రమం



చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. వైయస్సార్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, డి హెచ్ పి ఎస్ హనుమంతు అదేవిధంగా యం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకుడు అంజినప్ప, వైయస్సార్ పార్టీ తాలూకా కమిటీ సభ్యులు సికిందర్ మల్లికార్జున, శివన్న, మాలే గౌడ్, ఈరన్న, నరసింహ మండల కమిటీ సభ్యులు తిప్పేస్వామి, అంజలి, మంజునాథ్ ఓం కుమార్, రంగనాథ్, జబీఉల్లా, అరుణ్ భాష. ధను, నాగేష్ హరి ప్రసాద్, కిషోర్ బాబు, సర్పంచ్ రంగనాథ్ హనుమంతరాయప్ప , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మొహరం వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో మొహరం వేడుకలు ఘనంగా ముగి శాయి. మండలం లోని శింగన మల, చిన్న జలాల పురం, గురుగుంట్ల, గోవిందరాయుని పేట తదితర గ్రామాలలో మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు హిందూ,ముస్లిం ఐక్యతను చాటుతూ మొహరం పండుగ విశిష్టంగా జరుపుకున్నారు. శింగనమలలో వెండి దేవుడు ,అక్బర్ స్వామి,కొండమీద రాయుడ,ఇమాం హుసేన్ తదితర చావుడిలలో పండగను విశిష్టంగా నిర్వహించారు. దర్గా లో వెలసిన వెండి దేవుడు, గొల్లగేర్ లో వెలసిన అక్బర్ స్వామి పోట్లాడుకునే విన్యాసాన్ని మండల వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు తరలివచ్చి తిలకించారు. ఈ ఆచారం పూర్వం నుంచి



వస్తున్నట్లు భక్తాదులు తెలియజేశారు. చివరి రోజు తెల్లవారుజామున పీర్ల స్వాములు శింగనమల పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి,అనంతరం చావిడిలలో ఉంచి సాయంత్రం జల్ది కార్యక్రమం నిర్వహించారు. జల్దీ కార్యక్రమం సందర్భంగా వందలాది మంది ఇమాం హుసేన్ స్వామికి తమ ముడుపులు చెల్లించి ఆయన చల్లని దీవెనలు తీసుకోవడం జరిగింది. జల్దీ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని వివిధ స్వాములకు తమ ముక్కు బడులను తీర్చుకున్నారు.

## పైప్ లైన్ , డ్రిప్ పరి కరాలను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని గోపేపల్లి గ్రామానికి చెందిన ముక్తాపురం జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయ తోటలోని బోరు బావికి అమర్చిన పైప్లైన్లు, డ్రిప్పు పరికరాలు గుర్తు తెలి యని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది. గత మూడు సార్లు వ్యవసాయ తోటలో ధ్వంసం చేశారని, సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నల్లమాడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. పోలీసులు విచారణ నిర్వహించి పైప్ లైన్లు ధ్వంసానికి పాల్పడుతున్న వారిని గుర్తించి వారి పైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



## రాజమండ్రి రజక ఆకాంక్ష సభలో పాల్గొన్న రజక డైరెక్టర్ రామాంజనేయులు




తాడిపత్రి, మేజర్ న్యూస్:రాజమండ్రిలో జరిగిన రజక ఆకాంక్ష సభలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు. రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సి సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రజక కార్పొరేషన్ డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రజకుల అభ్యున్నతి కోసం కీలక అంశాలను సభలో ప్రస్తావించినట్లు తెలిపారు. అలాగే ముఖ్య అతిథులు మాట్లాడుతూ రజకుల సంక్షేమం, సమస్యలపై జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ సమావేశంలో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# మచ్చా దత్తరెడ్డి మెరుపు సెంచరీ

## - మచ్చా దత్తరెడ్డి 83 బంతుల్లో 100(నాటౌట్) 6 సిక్సర్లు, 11 ఫోర్లు

## - చిత్తూరు 455 ఆలౌట్ అనంతపురం 199/4

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్స్ మల్టీడే మ్యాచ్ లో అనంతపురం జిల్లా జట్టు పోరాడుతోంది అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న పోటీ ఆసక్తిగా మారింది చిత్తూరు జిల్లా జట్టు భారీ స్కోరు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన అనంతపురం జిల్లా జట్టు చిత్తూరు ఫాస్ట్ బౌలర్ల దాటికి అనంతపురం కుప్పకూలింది ఒక దశలో వరుసగా 4 వికెట్లు కోల్పోయిన అనంతపురం జిల్లా జట్టు రంజీ క్రీడాకారులు గిరినాథ్ రెడ్డి, మచ్చా దత్తరెడ్డి ఆదుకున్నారు. ఇద్దరూ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో అనంతపురం జట్టు పోరాడుతోంది రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంకొక వికెట్ పడకుండా 199 పరుగులు చేసి ఆడుతుంది ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి మెరుపు సెంచరీతో మరోసారి తన బ్యాట్ ను ఝులిపించాడు మచ్చ దత్తారెడ్డి గ్రౌండ్ నలుమూలల ఫోర్లు సిక్సర్లు కొట్టి ఆకట్టుకున్నారు. వన్డే మ్యాచ్ తరహాలో మచ్చ దత్తారెడ్డి బ్యాటింగ్ చేయడంతో చిత్తూరు జిల్లా జట్టుకు ఏమి చేయాలో దిక్కుతోచలేదు. అనేకసార్లు చిత్తూరు బౌలర్లను మార్చిన మరలా ఒక వికెట్ కూడా చిత్తూరు తీయలేకపోయింది. మచ్చా దత్త రెడ్డి కేవలం 83 బంతుల్లో 6 సిక్సర్లు, 11 ఫోర్లతో 100 (నాటౌట్) పరుగులు పూర్తి చేశాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ మ్యాచ్ లు అనంతపురం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్లో అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ లో రెండోవ రోజు ఓవర్ నైట్ స్కోరు 316/3 బ్యాటింగ్ కు వచ్చిన చిత్తూరు 115.2 ఓవర్లలో 455 పరుగులు చేసి ఆలౌట్ అయింది.



చిత్తూరు బ్యాటర్లు అభిషేక్ రెడ్డి (240) పృథిరాజ్ (132) పరుగులు చేశారు. అనంతపురం బౌలర్లు వినయ్ కుమార్ 4, దీపక్ 2, రాజుకుల్లాయ్యప్ప 2, ప్రదీప్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు అనంతరం మొదటి ఇన్నింగ్స్ ను ప్రారంభించిన అనంతపురం రెండోవ రోజు ఆట ముగిసే సమయానికి 44 ఓవర్లలో 199 పరుగులకు 4 వికెట్లను కోల్పోయింది. 73 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన అనంతపురం 5వ వికెట్ కు మచ్చా దత్తరెడ్డి, గిరినాథ్ రెడ్డి కలసి 126 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు అనంతపురం బ్యాటర్ మచ్చా దత్తరెడ్డి 83 బంతులోనే 6 సిక్సర్లు, 11 ఫోర్లతో 100 (నాటౌట్) పరుగులు పూర్తి చేశాడు. చిత్తూరు బౌలర్లు శ్రీకాంత్ 2, సాయినాథ్, మాధవ్ చెరో ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

### నెల్లూరు 44 పరుగుల ఆధిక్యం

రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ లో నెల్లూరు, కడప మ్యాచ్ రెండోవ రోజు కడప ఓవర్ నైట్ స్కోర్ 47/1 బ్యాటింగ్ కు వచ్చిన కడప 69.1 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది దీంతో నెల్లూరు నెల్లూరు మొదటి ఇన్నింగ్స్ 44 పరుగుల ఆధిక్యం సాధించింది. కడప బ్యాటర్లు షైక్ ఆసిఫ్ 62, వంశీకృష్ణ 54 పరుగులు తీశారు నెల్లూరు బౌలర్లు భరత్ 4, అఖిల్ 3, మాధవ్ 2, సుతేజ్ రెడ్డి 1 వికెట్ తీసుకున్నారు. నెల్లూరు తన రెండో ఇన్నింగ్స్ లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 39 ఓవర్లలో 179/6 పరుగులు తీశారు రేవంత్ రెడ్డి 76, సుబ్రహ్మణ్యం 33 పరుగులు చేశారు. కడప బౌలర్లు షైక్ ఆరిఫ్ 3, షరీఫ్ 2, షైక్ మహమ్మద్ 1 వికెట్ తీసుకున్నారు. రేపు మూడవరోజు మ్యాచ్ కొనసాగుతుందని ఈ టోర్నమెంట్ ఈ నెల 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమలింగారెడ్డి తెలిపారు.



## టి.డి.పల్లి లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

మడకశిర మేజర్ న్యూస్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో ప్రజలకు ప్రభుత్వం అందించిన పథకాలపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆదేశాల మేరకు మడకశిర మండలం టి.డి.పల్లి గ్రామంలో సోమవారం రోజు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని తెదేపా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి సుపరిపాలన పై కరపత్రాలను పంచిపెట్టారు.అనంతరం గ్రామాల్లో ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు మంజునాథ్ గౌడ,కస్టర్,ఇంచార్జ్,రంగే గౌడ,భూత్ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి,పంచాయతీ అధ్యక్షులు, భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ ఆశ్రమ సాధనకు ప్రతి కార్యకర్తకు నాయకుడు కృషి చేయాలని నాయకులు కోరారు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం దానిని వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా పెద్దవడుగూరు లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్ ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు రాజు నాయకులు రంగస్వామి దేవరాజు మారయ్య పెద్దయ్య మధుసూదన్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం ప్రత్యేకత ఉద్యమాల స్ఫూర్తి తదితర వాటిపై చర్చించారు ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం నాయకులు కార్యకర్తలు అందరూ పాటు పాడాలని తెలిపారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు

## లేపాక్షిలో ఘనంగా ఫోటోగ్రాఫర్స్ వర్క్ షాప్




లేపాక్షి ,మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్ లో కెనాన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎస్ఐ నరేంద్ర ,కర్ణాటక ప్రెసిడెంట్ నగేష్ ,ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ కిరణ్, లేపాక్షి యూనియన్ ప్రెసిడెంట్ మహేష్ , కెనాన్ టెక్నీషియన్ రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ ఫోటో వీడియోగ్రాఫర్లు తమ వృత్తిలో నాణ్యత పెంచుకొని మంచిగా ఫోటోలు తీయాలని తెలిపారు . అనంతరం యూనియన్ ప్రెసిడెంట్ మహేష్ మాట్లాడుతూ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కావాలని కోరగా తహసీల్దార్ స్పందించి త్వరలోనే అసోసియేషన్ స్థలం ఇస్తానని తెలిపారు. అనంతరం అధికారులకు అసోసియేషన్ ప్రెసిడెంట్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి, హిందూపురం ,చిలమత్తూర్, గోరంట్ల ఫోటోగ్రాఫర్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఈశ్వరయ్య మృతి



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని కళ్యాణ్ దుర్గం బైపాస్ లో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఈశ్వరయ్య అనే వ్యక్తి మృతి చెందాడు.. ట్రాఫిక్ పోలీసులు విచారణ చేపట్టారు యాక్సిడెంట్ అయిన వ్యక్తి తన జేబులోని ఆధార్ కార్డు ఆధారంగా అతన్ని ఈశ్వరయ్యగా గుర్తించారు వారి బంధువులకు సమాచారం అందించారు బాడీ నీ,పోస్టార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలపై ఇంటింటా అవగాహన

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని టిడిపి 31 వ వార్డు నాయకులు అహ్మద్ అలీ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని 31వ వార్డు పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్న ఆశయంతో సూపర్ సిక్స్ హామీలను ఎన్నికల ముందు ప్రకటించారని అధికారంలోకి రాగానే ఒక్కో హామీని అమలు చేయడం చేస్తున్నారని, ఇప్పటికే అమ్మకు వందనం, ఉచితగ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ, రైతులకు సంబంధించి ల్యాండ్ టైటిల్ యాక్ట్, చెత్త పన్ను ఇలా అనేక హామీలను అమలు చేసినట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల 15 న మహిళలకు ఉచిత బస్ సౌకర్యం పథకం అమలు చేయడం జరుగుతుం దని వివరించారు. అలాగే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఏడాది కాలంలో కదిరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, పట్టణాభివృద్ధిపై ప్రజలకు వివరించారు. అలాగే వార్డు పరిధిలో సమస్యలను సైతం ప్రజలను అడిగి ఆయన తెలుసు కోవడం జరిగింది. సమస్యలను తనకు తెలియజేస్తే ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



## వక్ఫ్ భూమిని పేదల ఇంటి స్థలాలకు కేటాయించండి

### - తహసీల్దార్ కు విన్నవించిన వీ.హెచ్.పీ

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణం నడిబొడ్డున దాసప్పరోడ్డుకు పక్కన నిరుపయోగంగా ఉన్న వక్ఫ్ బోర్డు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని , పట్టణంలో అత్యంత పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని విశ్వ హిందూ పరిషత్ సభ్యులు సోమవారం తహసీల్దార్ నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్షుడు దేవరెడ్డిపల్లి రాజేష్ మాట్లాడుతూ పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ భూమిలో పిచ్చి మొక్కలు, కంపచెట్లు విపరీతంగా పెరిగి, పందులు కుక్కలు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. అంతేకాకుండా ఈ భూమి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. దీంతో ఆ ప్రాంతానికి పగటివేళ్లలో వెళ్లాలంటేనే మహిళలు, యువతులు భయపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి గతంలో శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవస్థానంకు సంబంధించిన మాన్యం భూమిని ప్రభుత్వం సేకరించి పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లుగా ,ఈ స్థలాన్ని కూడా ప్రభుత్వం సేకరించి పట్టణంలో నీడలేని పేద కుటుంబాలకు, అణగారిన వర్గాల కుటుంబాలకు ఇళ్లపట్టాలను మంజూరు చేసి , వారిని ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీ ప్రధాన కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మాదుగొండే మల్లికార్జున పాల్గొన్నారు.






## ఎస్‌టియు ప్రాంతీయ సమావేశం

మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో సోమవారం రోజు ఎస్,టి,యు,ప్రాంతీయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి,కోనంకి చంద్రశేఖర్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బదిలీ ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు పొజిషన్,ఐడీ,లు కేటాయించి జీతాలు పొందేలా ఇదే నెలలో జీతాల బిల్లులు ఆమోదం తెలిపేలా చూడాలని అలాగే 12వ పి.ఆర్.కె అమలుతో పాటు 30% మధ్యంతర భృతి పెండింగ్లో ఉన్న డిఏలు చెల్లించాలని కోరారు.అలాగే ఉపాధ్యాయులకు బోధ నేతర పనులు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు,ఆదినారాయణ,డి,ఆర్, తిప్పేస్వామి,నవీన్,సత్యనారాయణరెడ్డి, మాలతి,తదితరులు,పాల్గొన్నారు.

## దాతల సహకారంతో అన్నదానం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 90 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు,సుబ్బయ్య, గంగాధర్,నారాయన్ రెడ్డి,బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సుంకిరెడ్డి తాత మృతి



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం పెద్దమట్లగొంధి గ్రామం వద్ద వెలసిన శ్రీ రామయ్య తాత శిష్యుడు తాతయ్య పూజారి మైలే సుంకిరెడ్డి(67) గుండెపోటుతో మృతి చెందారు.ఆయనకు తెల్లవారు జామున ఛాతిలో నొప్పి రాగా ఆయన కుటుంబ సభ్యులు శింగనమల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళగా అక్కడ ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు తెలియజేశారు.ఆయన భౌతికాయం పెద్దమట్లగొంధి గ్రామంలోని సొంత నివాసానికి తరలించడం జరిగింది. ఏన్నో దశాబ్దాల కాలం నుంచి శ్రీ రామయ్య తాత గుడికి సేవలు చేసి ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబ,సభ్యులు,రామయ్య తాత భక్తాదులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగి పోయారు.ఆయన భౌతికాయానికి పలువురు పూలమాలలు వేసి నివాలర్పించారు.

## శ్రీ చైతన్య లో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్ 2025

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ 2025 అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజిఎం మాట్లాడుతూ.. శ్రీ చైతన్య మేనేజ్మెంట్ నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ ప్రారంభించడం గొప్ప అనుభూతిని కలిగిస్తోందని అన్నారు. మొక్కలు మానవాళికి ఎంత అవసరమో చాటి చెప్పే ఈ కార్యక్రమం విద్యార్థుల సమక్షంలో విద్యార్థుల చేత మొక్కలు నాటించడం అనే విషయం చాలా ఉత్సాహాన్ని కలిగిస్తోందని అన్నారు. ప్రస్తుత రోజులలో పచ్చదనం అనే పదం రాయలసీమ ప్రాంతాలలో చాలాచోట్ల కనుమరుగైనదని ఈ గ్రీన్ ఇండియా మిషన్ లో భాగంగా ఆ పచ్చదనాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు విద్యార్థులు, శ్రీ చైతన్య మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నామని తెలియజేశారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలు అనే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలియజేశారు. ప్రస్తుత రోజులలో మొక్కల పెంపకం చాలా ఆవశ్యకమని, అందువలనే పచ్చదనం



విస్తరిస్తుందని తద్వారా వర్షాలు అధికంగా రావడానికి అవకాశం ఉందని, అప్పుడు మాత్రమే రాళ్ల సీమ పచ్చగా తయారవుతూ రతనాలసీమగా మారుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనేక మొక్కలు నాటి వాటి యొక్క సంరక్షణ బాధ్యత మేమే తీసుకుంటాము అని ప్రతిజ్ఞ చేశారు. ఆ చిన్నారులు చేసిన ప్రతిజ్ఞకు ఏజీఎం సుబ్బారెడ్డి గారు ఎంతగానో సంతోషప డుతూ, ఇంతటి గొప్ప కార్యదీక్షతకు ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, డీన్ లు చిన్న కృష్ణారెడ్డి మరియు భవిత, కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, పీఈటీలు రవిరాజ్ విజయ, ఏవో రామకృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.